మహబూబ్‌నగర్
వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

అమరుల త్యాగం..

మరువలేనిది

- జిల్లాలో రూ.552 కోట్ల అంచనా
- వ్యయంతో 11,035 ఇండ్లు మంజూరు
- మహిళల ఆర్థిక అభ్యున్నతికి ప్రత్యేక ప్రణాళికలు
- సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సమగ్ర ప్రగతి
- ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
- అట్టహాసంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 2, ప్రభాతవార్త : దశాబ్దాల సుదీర్ఘ పోరాటాలు,ఎంతోమంది ఆత్మ బలిదానాలు,అమరుల త్యాగ ఫలితంగానే స్వరాష్ట్రంగా తెలంగాణ సిద్ధించిందని, ఈ ఆవిర్భావ ఉత్సవంలో భాగస్వాములమవుతున్నందుకు మన మందరం సంబుర పడాల్సిన రోజని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లికృష్ణారావు అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ చేసి హాజరైన ప్రజలు, అధికారులు, విద్యార్థులను ఉద్దేశించి సందేశం ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన మహోద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ సందర్భంగా తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పిస్తున్నాను. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్-2047" విజన్‌తో ప్రజా ప్రభుత్వం అభివృద్ధి,సంక్షేమం,పారదర్శకపాలన,సమగ్ర ప్రగతి లక్ష్యాలతో ముందుకు సాగుతోందన్నారు.గత ప్రభుత్వం చేసిన ఆర్థిక,వ్యవస్థల విధ్వంసాన్ని సరిచేస్తూ,పాత అప్పులను, వాటి వడ్డీలను కట్టుకుంటూనే పాలనను గాడిలో పెట్టాం. ఆర్థిక క్రమ శిక్షణను పాటిస్తూనే,ప్రజలకిచ్చిన వాగ్దానాలను నెరవేర్చడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నామని స్పష్టంగా చెప్పారు. ప్రజల ప్రయోజనాలే పరమావధిగా, రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా సాగుతున్న ఈ ప్రజా ప్రభుత్వంలో ఉమ్మడి జిల్లా నుంచి రాష్ట్ర మంత్రిగా ప్రాతినిధ్యం వహించే అవకాశం కల్పించిన ప్రజానీకానికి, ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.మహోన్నత చారిత్రక మహబూబ్‌నగర్‌జిల్లా సర్వతోముఖాభివృద్ధికి అనేక పథకాలు,కార్యక్రమాలు రూపొందించి అమలుచేయడం జరుగుతున్నదన్నారు.

చేయూత..

95,468మంది చేయూత పెన్షన్‌దారులకు రూ.23.85 కోట్లు పంపిణీ చేశామని,అర్హులైన వారికి నూతన పెన్షన్లను మంజూరు చేస్తున్నామన్నారు.ఇందిరామహిళా శక్తిపథకం. రాష్ట్రంలోని కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయాలనేది మా ప్రభుత్వ సంకల్పం అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి పథకంతో మహిళలు ఆర్థికంగా ప్రగతి సాధిస్తున్నారని తెలిపారు. 2025,26 సంవత్సరానికి గాను 9,639 సంఘాలకు 377.58 టార్గెట్ కాగా, 3,941 సంఘాలకు రూ.400.51 కోట్లు మంజూరు చేయడమైనది. ఆదే విధంగా 2026,27 సంవత్సరానికి గాను ఇప్పటికి వరకు 324 గ్రూప్‌లకు రూ.40.01కోట్ల రుణాలు ఇప్పించడమైనది.

వడ్డీ లేని రుణాలు..

ఏప్రిల్ 2024 నుండి మార్చి, 2025 వరకు 26,604 సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకు రూ.27.97లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు.మహిళాశక్తి పథకంద్వారా పెట్రోల్ బంకు ఏర్పాటుకు నేషనల్ హైవే పక్కన 15గుంటల భూమి కేటాయించినట్లు తెలిపారు.ఇందిరా మహిళా శక్తి క్రింద మహిళా శక్తి క్యాంటీన్లు, పెట్రోల్ బంకు, మండల సమాఖ్యలకు ఆర్.టీ.సీ. బస్సులను మొదటివిడతలో 7మండలాలకు కేటాయించడమైనది. రెండవ విడతలో భాగంగా 8మండలాలకు 8బస్సులు కొనుగోలు చేయుటకు 2.88 కోట్ల రూపాయలు మంజూరు చేసి మహిళా అభ్యున్నతికి కృషిచేస్తున్నామన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి

ప్రగతి నివేదిక వెల్లడిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

హామీపథకంలో భాగంగా 2025,26 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు67వేలకుటుంబాలకు 17లక్షల 17వేల పనిదినాలు కల్పించామని,కళ్యాణలక్ష్మి /షాదీముబారక్ కింద46వేల మందికి రూ.466 కోట్ల ఆర్థిక సహాయం అందించామన్నారు.

ఇందిరమ్మ ఇండ్లు వథకం..

ప్రతి కుటుంబానికి సొంతఇల్లు ఉండడం వారి ఆత్మగౌరవానికి చిహ్నం అన్నారు.దీనిని గుర్తించి ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు" అనే పవిత్రమైన ఒకబృహత్తర కార్యక్రమాన్ని ప్రారం భించింది. దీనికోసం పేదకుటుంబాలకు వారి సొంతస్థలాల్లో ఇళ్ల నిర్మాణం కోసంలబ్ధిదారులకు ఒక్కొక్క ఇంటికి 5లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నాము.ఈపథకం కింద ప్రతి నియోజకవర్గంలో 3,500 గృహాలు నిర్మించడం జరుగుతుంది.

రైతు భరోసా పథకం..

రైతులకుపెట్టుబడి సహాయంకోసం రైతుభరోసా పథకం ద్వారా ప్రతీ సీజన్‌కు ఎకరాకు 6,000ల చొప్పున రెండు పంటలకు కలిపి సంవత్సరానికి రూ.12,000 సహాయం అందిస్తున్నాం. యాసంగి (2025,26)సీజనుకు గాను జిల్లాలోని మొత్తం రెండులక్షల అరవైవేల మూడువందల ముప్పైరెండు (2,60,332)మంది రైతులకు గాను రూ.263.21 కోట్లు కేటాయించడం జరిగింది. లక్ష ఇరవై మూడు వేల రెండు వందల నలభై ఎనిమిది (1,23,248) మంది రైతులకు రూ. 166.69 కోట్లు వారి బ్యాంకు ఖాతాలలో జమ చేయడమైనది.

వరి ధాన్యం కొనుగోలు..

జిల్లాలో ఇప్పటివరకు ఖరీఫ్ 2025,26 సీజన్‌కు సంబంధించి 1,43,844 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని 28,664 మంది రైతులనుండి కొనుగోలు చేయడమైనది. రూ.343.64 కోట్ల విలువైన ధాన్యాన్ని 195వరి కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసి,ఆసొమ్మును రైతుల ఖాతాలలో జమ చేసినట్లు తెలిపారు.సన్న బియ్యం పంపిణీజిల్లాలోని 506 రేషన్ షాపుల ద్వారా కార్డులోని ఒక్కొక్క సభ్యునికి 6కిలోల సన్న బియ్యం పంపిణీ చేయబడుతోంది. 2,78,386 కార్డుల లబ్ధిదారులకు 6045.496 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ చేస్తున్నాం.

భూ భారతి చట్టం..

గతప్రభుత్వం హయంలో ధరణితో రైతులు అలవికాని కష్టాలను ఎదుర్కొన్నారు.ఈభూసమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం తెలంగాణ భూభారతి చట్టం 2025ను అమలు చేసిందన్నారు.ఈవిధానానికి అనుగుణంగా భూభారతి" పోర్టల్ ద్వారా రైతులు పారదర్శకంగా, వేగవంతంగా తమ వివరాలను తెలుసుకోవడంతో పాటు, భూమి రిజిస్ట్రేషన్లు, మ్యూటేషన్లు, ఆస్తుల బదిలీలకు జవాబుదారీతనం, సురక్షితమైన, ఇబ్బంది లేకుండా ప్రజలకు సేవలను అందించడం ఈ పోర్టల్ యొక్క లక్ష్యం. దీనిలో భాగంగా మహబూబ్ నగర్ జిల్లాలోని ఇప్పటికి 5,455 అర్జీలను పరిష్కరించడం జరిగిందన్నారు.

విద్యా..

ఏ దేశ భవిష్యత్తైనా విద్యతోనే నిర్మితమవుతుంది. ఈ సత్యాన్ని గుర్తించిన ప్రభుత్వం విద్యారంగంలో చారిత్రాత్మక మార్పులు తీసుకొచ్చే దిశగా అడుగులు వేస్తోంది. -మిగతా4లో..

సకలజనుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

సమాజంలోని అన్ని వర్గాలకు స్వేచ్ఛ

చీఫ్ విప్, తెలంగాణ శాసనమండలి

పట్నం మహేందర్ రెడ్డి

వనపర్తి ప్రతినిధి, జూన్ 2,ప్రభాతవార్త: రాష్ట్రంలో సృష్టిస్తున్న సంపదను సమానత్వం,సామజిక న్యాయం ప్రాతిపదికగా ప్రజలందరికీ పంపిణీ జరగాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తూ, సకలజనుల సంక్షేమానికి పాటుపడుతున్నదని చీఫ్ విప్, తెలంగాణ శాసనమండలి పట్నం మహేందర్ రెడ్డి అన్నారు.జూన్ 2, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం వనపర్తి జిల్లాలోని ఐ.డి.ఓ.సి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తెలంగాణ వేడుకలకు పట్నం మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించారు.అంతకుముందు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన చీఫ్‌విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి స్వాగతం పలికారు.అనంతరం ముఖ్యఅతిథి పోలీస్ శాఖ ద్వారా ఇచ్చిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం వివిధశాఖల శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన లక్ష్యాల పై ప్రగతి నివేదికను చదివి వినిపించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వేడుకలకు హాజరైన పార్లమెంట్ సభ్యులకు, శాసనమండలి సభ్యులకు, శాసనసభ్యులకు, కలెక్టర్‌కు, అదనపు కలెక్టర్లకు, జిల్లా న్యాయమూర్తులకు, జిల్లాఎస్పీ ,ఇతర ప్రజాప్రతినిధులకు, వివిధ శాఖల జిల్లా అధికారులకు,విద్యార్థులకు,ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడి యా మిత్రులకు,పుర ప్రముఖులకు నా హృదయ పూర్వక తెలంగాణరాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రణాళికాబద్దమైన విధానాలు,ఆర్థిక క్రమశిక్షణ,అందరి సహకారంతో అన్ని రంగాలలో ప్రభుత్వం ముందుకు సాగుతుందని చెప్పారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమం మార్చి 6 నుండి జూన్12వరకు నిర్వహించ తలపెట్టినందున జిల్లాలో ఇప్పటివరకు 9అంశాలు అనగా పరిశుభ్రత, ఆరోగ్యం,రహదారి భద్రత అరైవ్ అలైవ్, సంక్షేమ పథకాల అమలు,పిల్లలభద్రత,నోడ్రగ్స్ ప్రచారం, రైతు సంక్షేమం, విద్యా,ఉపాధిఅవకాశాలు,యువత,క్రీడలకు ప్రోత్సాహం, మహిళా శిశు సంక్షేమం కార్యక్రమాలు చేపట్టి ప్రజలలో ప్రభుత్వం చేపడుతున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనుల వివరాలు గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లాస్థాయి సమావేశాలలో ప్రజలకు వివరించడం జరిగిందన్నారు. మన రాజ్యాంగంలో పొందుపర్చినట్లు మన తెలంగాణ ప్రభుత్వం సమాజంలోని అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం ,సమాన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చే క్రమంలో 6 గ్యారెంటీలను ప్రకటించడం జరిగింది. ఆ దిశగా ప్రభుత్వం వివిదరకాల సంక్షేమ పథకాలను అమలు పరుస్తుందని తెలిపారు.

మహాలక్ష్మి పథకం...

మహిళా శక్తి పథకము,రాజీవ్ ఆరోగ్యశ్రీ -మిగతా4లో..

జెండాకు వందనం చేస్తున్న చీఫ్ వీఫ్ పట్నం మహేందర్ రెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యే మెగా రెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి

వీసీలో పాల్గొన్న కలెక్టర్ కుష్బూ గుప్తా. ఎస్పీ జానకి ధరావత్

సీఎం పర్యటనను విజయవంతం చేయాలి

ఈనెల 4,5 తేదీల్లో ప్రాజెక్టుల సందర్శన

వీసీలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, అధికారులకు ఆదేశం

మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 2, ప్రభాతవార్త :ఉమ్మడి మహబూబ్‌నగర్‌జిల్లాల్లో నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్,నారాయణపేట, గద్వాలలో చేపట్టిన కీలక సాగునీటి ప్రాజెక్టుల సందర్శనకు రానున్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర సాగునీటి పారుదల శాఖమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు లు ఆదేశించారు. పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను ఎలాంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలని ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, ఎమ్మెల్యేలు, సంబంధిత శాఖల అధికారులకు సూచించారు.మంగళవారం హైదరాబాద్‌లోని బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్ నుంచి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలకు చెందిన కలెక్టర్లు, పోలీసు సూపరింటెండెంట్లు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యటన మార్గం, భద్రతా ఏర్పాట్లు, ప్రజా ప్రతినిధుల సమన్వయం, సాగునీటి ప్రాజెక్టుల వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లపై సవివరంగా మంత్రులు అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రైతాంగ సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. సాగునీటి రంగ అభివృద్ధి ద్వారా వ్యవసాయాన్ని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో నిర్మితమవుతున్న నీటిపారుదల ప్రాజెక్టులు పూర్తయితే ఈ ప్రాంత రైతులకు వరంగా మార్పు చెందుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలోనే ఈనెల 4,5తేదీల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ప్రాజెక్టులను సందర్శించి వాటి పురోగతిని పరిశీలించనున్నారని చెప్పారు.ముఖ్య మంత్రి పర్యటన సందర్భంగా ప్రాజెక్టుల ప్రాధాన్యత, వాటి ద్వారా సాగులోకి వచ్చిన కొత్త ఆయకట్టు, రైతులకు కలిగిన ప్రయోజనాలు, భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలను సమగ్రంగా ముఖ్యమంత్రికి అధికారులకు సూచించారు. పర్యటనలో పాల్గొనే వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, రవాణా, వైద్య సదుపాయాలు తదితర ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాల్లో అవసరమైన ముందస్తు చర్యలతో పాటు సాగునీటి ప్రాజెక్టుల సందర్శనకు ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమమని, జిల్లాల వారీగా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి అన్ని ఏర్పాట్లను సమయానికి పూర్తి చేయాలని సూచించారు. భద్రతా ఏర్పాట్ల విషయంలో ఎలాంటి నిరక్ష్యానికి తావులేకుండా పోలీసు శాఖ -మిగతా4లో..

అభివృద్ధి,సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వ కార్యక్రమాలు

తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి, ప్రభుత్వ సలహాదారు (క్రీడా వ్యవహారాలు) ఎ.పి.జితేందర్ రెడ్డి

ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో విశేష కృషి చేసిన అధికారులకు ప్రశంసాపత్రాలు

ఆకట్టుకున్న చిన్నారుల నృత్య కార్యక్రమాలు

వివిధ శాఖల ద్వారా అభివృద్ధి కార్యక్రమాలపై స్టాల్స్ ఏర్పాటు

ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

గద్వాల జూన్ 2, ప్రభాతవార్త : అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను నిర్వహిస్తుందని, తెలంగాణ రైజింగ్2047 విజన్‌తో ముందుకెళ్తున్నట్లు ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి, క్రీడా వ్యవహారాల సలహాదారు ఎ.పి.జితేందర్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా

జాతీయ పథకానికి సెల్యూట్ చేస్తున్న జితేందర్ రెడ్డి, కలెక్టర్, ఎమ్మెల్యే లు, రాష్ట్ర చైర్ పర్సన్స్ సరిత, గట్టు తిమ్మప్ప,మున్సిపల్ చైర్మెన్ తదితరులు

నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి న్యూ ఢిల్లీ ప్రభుత్వ సలహాదారు (క్రీడా వ్యవహారాలు) ఎ.పి. జితేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసులు గౌరవ వందనంతో జిల్లా యంత్రాంగం తరపున ఘన స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, గద్వాల, అలంపూర్ శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, విజయుడు, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, ఇతర అతిథులతో కలిసి మహనీయుల చిత్రపటాలకు పూజా కార్యక్రమం అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సాంస్కృతిక సారధి కళాకారులచే తెలంగాణ గీత ఆలాపన చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి, క్రీడా వ్యవహారాల సలహాదారు ఎ.పి.జితేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, స్వరాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన వారి త్యాగాల పునాదులపైనే నేటి తెలంగాణ అభివృద్ధి సాధిస్తోందని పేర్కొంటూ, అమరుల కుటుంబాలు, ఉద్యమకారులకు ప్రణామాలు తెలిపారు. తెలంగాణ రైజింగ్2047 విజన్‌లో పేదల సంక్షేమం, సమగ్ర విధానాల రూపకల్పన, ప్రపంచస్థాయి మౌలిక వసతులు, పారదర్శక సుపరిపాలన అనే నాలుగు కీలక అంశాలకు ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం ప్రభుత్వం ఇప్పటికే పలు కీలక విధానాలను రూపొందించగా, ఈ విజన్ డాక్యుమెంట్ భవిష్యత్ తెలంగాణ అభివృద్ధికి మార్గదర్శకంగా నిలుస్తుందని తెలిపారు. మార్చి 6 నుంచి జూన్ 12 వరకు నిర్వహిస్తున్న ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వివిధ థీమ్స్ పై జిల్లావ్యాప్తంగా విస్తృత కార్యక్రమాలు నిర్వహించి, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు ప్రజలకు చేరవేసినట్లు తెలిపారు. మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తూ జిల్లాలో ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా 3 కోట్ల 2 లక్షల 75 వేల మంది మహిళలకు ఇప్పటివరకు సుమారు రూ.117 కోట్ల 45 లక్షల 7 వేల విలువైన ప్రయోజనం కల్పించగా, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద 16 వేల 391 మందికి రూ.46 కోట్ల 32 లక్షల వ్యయంతో వైద్య సేవలు అందించినట్లు తెలిపారు. రైతు -మిగతా4లో..

జాతీయ పతాకావిష్కరణ చేసిన మంత్రి వాకిటి శ్రీహరి

తెలంగాణ రైజింగ్ 2047తో అభివృద్ధి లక్ష్యాల దిశగా రాష్ట్రం

రాష్ట్ర క్రీడలు, పాడి పరిశ్రమాభివృద్ధి, పశుసంవర్ధక, మత్స్య,

యువజన సేవల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి

నారాయణపేట, జూన్ 2 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర క్రీడలు, పాడి పరిశ్రమాభివృద్ధి, పశుసంవర్ధక, మత్స్య, యువజన సేవల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో "తెలంగాణ రైజింగ్2047" విజన్‌తో రాష్ట్రాన్ని దేశ,ప్రపంచ స్థాయిలో అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి పేర్కొన్నారు.పేదల సంక్షేమం, పారదర్శక పాలన, ప్రపంచ స్థాయి మౌలిక - మిగతా4లో..

వృద్ధురాలిపై లైంగిక దాడి

చోరీ కేసును ఛేదించిన వనపర్తి పోలీసులు : జిల్లా ఎస్పీ సునిత రెడ్డి

24 గంటల్లోనే నిందితుడి అరెస్టు

బంగారం, నగదు, మొబైళ్లు, ద్విచక్ర వాహనం స్వాధీనం

డీఎస్పీ గిరిబాబు, సీఐ రత్నం ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాల దర్యాప్తు

కేసును ఛేదించిన పోలీసు అధికారులకు రివార్డులు ప్రకటించిన జిల్లా ఎస్పీ

వనపర్తి,జూన్ 2, ప్రభాతవార్త: మహిళల భద్రతకు భంగం కలిగించే నేరస్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం. బాధితులకు న్యాయం చేయడం పోలీసు శాఖ ప్రథమ బాధ్యత. వృద్ధురాలిపై లైంగిక దాడి చేసి చోరీకి పాల్పడిన నిందితుడిని అత్యంత

కేసు వివరాలు వెల్లడిస్తున్న జిల్లా ఎస్పీ

వేగంగా గుర్తించి అరెస్టు చేయడం ద్వారా వనపర్తి పోలీసులు తమ విధి నిబద్ధతను మరోసారి నిరూపించారు. సాంకేతిక ఆధారాలు, క్షేత్రస్థాయి దర్యాప్తు సమన్వయంతో నిందితుడిని చట్టం ముందు నిలబెట్టాం. మహిళలపై నేరాలకు పాల్పడే వారెవరైనా తప్పించుకోలేరనే సందేశాన్ని ఈ కేసు ద్వారా స్పష్టం చేస్తున్నామని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, పేర్కొన్నారు.55 ఏండ్ల వృద్ధురాలి పై హత్యాచారం చేసి...చోరికి పాల్పడిన నిందితుడిని అరెస్టు చేసి కోర్టు లో హాజరు పరుస్తున్నామని వనపర్తి జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి తెలిపారు.

మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, మీడియాతో మాట్లాడారు. మే 30వ తేదిన 55 ఏండ్ల వృద్ధురాలికి మాయ మాటలు చెప్పి మోటార్ సైకిల్ పై ఎక్కించుకొని... వనపర్తి రూరల్ స్టేషన్ పరిధిలోని శ్రీ మేధా టౌన్ షిప్ సమీపంలోని చెట్లపొదల్లోకి తీసుకెళ్లి నాపై లైంగిక దాడి చేసి, అనంతరం ఆభరణాలు, నగదు దొంగలించాడని ఓ వృద్ధురాలు రూరల్ పోలీసు స్టేషన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, వనపర్తి డిఎస్పీ, గిరిబాబు, సీఐ రత్నం నేతృత్వంలో ధర్యాప్తు ప్రారంభించారు. ఈ క్రమంలో పోలీసులు సీసీ టీవీలు,మొబైల్ టవర్ లొకేషన్ వంటి సాంకేతికత సహాయంతో జోగులాంబ గద్వాల జిల్లా,గట్టు మండలం,ఆలూరు గ్రామానికి చెందిన నిందితుడు కుర్వ నవీన్(24) అదుపులోకి తీసుకొని విచారించారు. నిందితుడు నేరం ఒప్పుకున్నాడు. నిందితుడి నుండి 7గ్రాములు మంగళ సూత్రం, చెవి కమ్మలు (సుమారు 40 వేలు), ఐదువేల రూపాయల నగదు, ఒక కత్తి, ఒక మోటర్ బైక్, నిందితుడి సెల్ ఫోన్ తో పాటుగా 14 మొబైల్ ఫోన్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పూర్తి దర్యాప్తు అనంతరం పూర్తి సమాచారం తెలుపు తామని ఎస్పీ పేర్కొన్నారు.ఈచోరీ కేసును చేదించిన వనపర్తి సీఐ రత్నం,ఎస్సైలు హృషికేష్, హరిప్రసాద్,పోలీస్ కానిస్టేబుల్ నవీన్‌గౌడ్ ఆంజనేయులు, రఫీ,అభిషేక్,యుగంధర్‌గౌడ్‌లను -మిగతా4లో..

రక్తపు మడుగుల్లో

జాతీయ రహదారి

- ఇద్దరు యువకులు మృతి .. ఒకరి పరిస్థితి విషమయం

కల్వకుర్తి,జూన్ 2 ప్రభాతవార్త: కల్వకుర్తి మండలం తాండ్ర గేట్ సమీపంలో జడ్చర్ల-కోదాడ జాతీయ రహదారిపై సోమవారం అర్ధరాత్రి చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు యువకులు మృతి చెందగా, ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు వంగూరు మండల కేంద్రానికి చెందిన బండపల్లి పరమేష్ (23), బండపల్లి బాలు(22), బండపల్లిరాజు ముగ్గురుకలిసి సోమవారం అర్ధరాత్రి వంగూరు నుంచి కల్వకుర్తికి వెళ్ళి పనులు ముగించుకొని తిరుగు - మిగతా4లో..

మృతి చెందిన పరమేష్, బాలు ఫైల్

నిరుపేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి

గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న సర్పంచి

అచ్చంపేట, జూన్ 2 ప్రభాతవార్త: నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చాలని నిరుపేదల సంక్షేమంకోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ అన్నారు.మంగళవారం అచ్చంపేట మండలంలోని పులిజాల గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. అదే విధంగా గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశంలో పాల్గొని ప్రారంబించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రప్రభుత్వంలో నిరుపేదలకు గుడిసెలేని రాష్ట్రంగా మార్చడమే లక్ష్యంగా రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముందుకు సాగుతున్నారని స్పష్టం చేశారు.గ్రామాలలో పాలన సౌలభ్యం కోసం నూతన గ్రామ పంచాయతీలు నిర్మించడం జరుగుతుందని అదేవిధంగా గ్రామాలలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనచేయడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామసర్పంచి ఇమ్మడి వెంకటయ్య,ఉపసర్పంచి ఆవులరమేష్,శ్రీఉమామహేశ్వర దేవస్థానం చైర్మన్ భీరం మాధవరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు,గోపాల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలు పార్టీ బలోపేతానికి
వర్గాలు లేకుండా పని చేయాలి: ఎమ్మెల్యే

గ్రామ నాయకులతో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి, జూన్ 2 ప్రభాతవార్త: గ్రామాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేయాలని అప్పుడే పార్టీ బలోపేతమవుతుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. కల్వకుర్తి మండలంలోని మార్చాల గ్రామ కాంగ్రెస్‌పార్టీ నాయకులు,కార్యకర్తలతో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఇటీవల ముగిసిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన భారతమ్మ, స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసిన చల్మారెడ్డితో రెండువర్గాలుగా ఒకేపార్టీలో ఉన్న ముఖ్యనాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి వారి మధ్య ఉన్న అభిప్రాయాలను తెలుసుకొని అపోహలను తొలగించి సర్ది చెప్పారు.ఇరువర్గాలు గ్రామంలో ఏకతాటిపైకి వచ్చికాంగ్రెస్‌పార్టీ బలోపేతానికి కృషిచేయాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి, మార్చాల గ్రామ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న టిప్పర్లు అడ్డుకున్న గ్రామస్తులు

ఇసుక టిప్పర్లను అడ్డుకున్న సర్పంచ్ రమేష్ రెడ్డి

ఉప్పునుంతల,జూన్2,ప్రభాతవార్త : మండలంలోని దాసర్లపల్లి నుంచి సోమవారం రాత్రి అక్రమంగా తరలిస్తున్న ఇసుకటిప్పర్లను గ్రామ సర్పంచ్ బోధన పల్లి రమేష్ రెడ్డి,ఉప సర్పంచ్ పానుగంటి శంకర్‌తో పాటు గ్రామస్తులు అక్రమ ఇసుకటిప్పర్లను అడ్డుకున్నారు. అనుమతులు ఉంటే పగటి వేళల్లో వెళ్లాలి తప్పా రాత్రివేళలో నడిపించడంలో అంతర్యం ఏంటి, అసలు మద్దిమడుగులో కనెక్షన్ పేరు మీద అనుమతిలిస్తున్నది ఎవరు? అక్కడ ఎలాంటి నిర్మాణాలు లేనట్లు తెలుస్తుంది.మద్దిమడుగు సమీపంలో సంతు సేవాలాల్ నిర్మాణానికి ఇసుక అవసరముందని తరలించడం సరికాదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అనుమతులు లేకుండా ఇసుకను తరలించడం ఎంతవరకు సమంజసం అని,తమవ్యవసాయ పొలాలకు సాగునిర్వహించే దుందుభి వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న మాఫియా పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆందోళనలో చేపట్టారు. అనంతరం ఇసుక టిప్పర్లను స్థానిక పోలీస్ స్టేషన్ లో అప్పగించినట్లు గ్రామ సర్పంచు బోధన పల్లి రమేష్ రెడ్డి పేర్కొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు నగదు బహుమతులు

బహుమతులు అందచేస్తున్న గ్రామ సర్పంచ్

కెటిదొడ్డి జూన్ 2,ప్రభాతవార్త: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా మంగళవారం మండల పరిధిలోని పాతపాలెం గ్రామ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రాఘవేంద్ర ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగుర వేశారు. అనంతరం ఇటీవల పదో తరగతి పరీక్షా ఫలితాల్లో 500 పైగా మార్కులు సాధించిన పాతపాలెం జెడ్పీహెచ్ఎస్ నలుగురు విద్యార్థులకు గ్రామ సర్పంచ్ మార్క శారదా జనార్దన్ శాలువాతో సన్మానించి,నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కెటిదొడ్డి మండలంలో 542 మార్కులు సాధించి ,మండల రెండవ స్థానంలో నిలిచిన స్వాతి అనే విద్యార్థికి 2,000, కే.పవన్ (535)కు రూ.1,500, అఖిల (524 మార్కులు) రూ.1,000, వంశీ (524) రూ. 1,000 నగదు అందజేశారు.ఈసందర్భంగా గ్రామ సర్పంచ్ విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం అందించడం జరిగిందని అన్నారు. విద్యార్థులకు ఈ విధమైన ప్రోత్సాహక బహుమతులు అందించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సర్పంచ్ దంపతులకు కృతజ్ఞతలు తెలియజేశారు. పాఠశాల విద్యాభివృద్ధికి నిరంతరం సహకరించాలని గ్రామ సర్పంచ్‌ను కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీరంగాపూర్‌లో బడిబాట కార్యక్రమం

బడిబాట కార్యక్రమం నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

శ్రీరంగాపూర్, జూన్ 2 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా శ్రీరంగాపూర్ మండలంలోని కంబాలపురం యుపిఎస్ స్కూల్‌లో ప్రధానోపాధ్యాయుడు మురళీధర్ రెడ్డి జెండాను ఎగరవేయడం జరిగింది.తదనంతరం పాఠశాల ఉపాధ్యాయ బృందం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.పాఠశాలలో విద్యార్థుల నమోదును పెంచడానికి బడి మానివేసిన పిల్లలను తిరిగి చేర్చుకోవడానికి పాఠశాలలో అందించే ఉచిత పాఠ్యపుస్తకాలు యూనిఫాం, మధ్యాహ్నం భోజనం, ఆంగ్ల మధ్యమం బోధన గురించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు వివరించడం జరిగింది. బడిబాట కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విజయకుమార్ రెడ్డి ఉపసర్పంచ్ నార్య నాయక్ పంచాయతీ కార్యదర్శులు ఆంజనేయులు అంగన్‌వాడీ టీచర్,వార్డ్ మెంబర్లు, ఫీల్డ్ అసిస్టెంట్,గ్రామ నాయకులు, గ్రామ ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొనడం జరిగింది.

బలహీన వర్గాల వారు చదువుపై
దృష్టి సారించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

ఖిల్లా గణపురం జూన్ 2, ప్రభాతవార్త: బలహీన వర్గాల వారు చదువుపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మలికి మీయాన్ పల్లి సర్పంచ్ రామకృష్ణ అన్నారు మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో జెండాను ఆవిష్కరించి అనంతరం ఆయన మాట్లాడుతూ 2025, 26 సంవత్సరం లో గ్రామానికి చెందిన ఏడు మంది దళిత విద్యార్థులు పదవ తరగతిలో 400కు పైగా మార్కులు సాధించారని వారందరినీ మెమొంటోలు శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది . భవిష్యత్తులో మంచి చదువులు చదివి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని వారి చదువులకు ఏమైనా ఇబ్బందులు కలిగితే గ్రామస్తులు అందరితో కలిసి సహకరిస్తామని చెప్పారు.ఈకార్యక్రమంలో పంచాయతీకార్యదర్శి రాజ్‌కుమార్ వార్డుసభ్యులు సత్తిరెడ్డి తిమ్మాపురం ఆంజనేయులు, శ్రీశైలం గౌడ్ శివకుమార్ గుంటి రాజు జగదీష్ శ్రీను బిక్షపతి నవీన్ న్ అంగన్వాడి టీచర్ వహీదా బేగం పలువురు గ్రామ యువకులు పాల్గొన్నారు.

సారూ.... రిక్షా ఇప్పించండి..
ఓ దివ్యాంగుడి ఆవేదన

దివ్యాంగుడు ఇమిడి నిరంజన్

రేవల్లి, జూన్ 2 ప్రభాతవార్త: రేవల్లి మండలానికి చెందిన ఇమిడి నిరంజన్ దివ్యాంగుడు రిక్షా కోసం మూడు నాలుగు సార్లు అర్జీ పెట్టుకున్నాడు. ఇంటి నుంచి బయటకి వెళ్లాలంటే నడవడానికి ఇబ్బందిగా ఉందని, అర్జీ పెట్టుకున్న ఇప్పటివరకు మంజూరు కాలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. తన జీవనోపాధికి రిక్షా అవసరమని అధికారులను కలిసిన రిక్షా మంజూరు కాలేదు. అధికారులు స్పందించి రిక్షా వచ్చే విధంగా చూడాలని అధికారులు కోరాడు.

ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జాతీయ జెండాను ఎగరవేస్తున్న తహసీల్దార్ అద్దంకి సునీత

ఉప్పునుంతల,జూన్ 2 ప్రభాతవార్త : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం మండలంలో ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల కేంద్రమైన ఉప్పునుంతల తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ అద్దంకి సునీత, ఎంపిడిఓ, ఎంఆర్ సి కార్యాలయం వద్ద ఎంపిడిఓ వరుణ్ తేజ, రైతు వేదిక వద్ద మండల వ్యవసాయ అధికారి కొర్ర రమేష్, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై పుట్ట మహేష్ గౌడ్, వైద్యశాలల వద్ద డాక్టర్ స్వప్న, డాక్టర్ ప్రవీణ్‌కుమార్,గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచు చింత గాళ్ళ శ్రీనివాసులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద విండో చైర్మన్ మద్దు నరేందర్ రెడ్డి , ఐకెపి కార్యాలయం వద్ద ఐకెపి ఎపిఎం బాలచందర్,జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఉప తహసీల్దార్ రమేష్, మండల పంచాయతీ అధికారి వెంకటేష్,సంఘ సిఇఒ కొత్త రవీందర్ రావు, అన్ని శాఖల అధికారులు , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవాబుపేటలో..

నవాబుపేట, మే 2 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలను మంగళవారం మండల వ్యాప్తంగా అట్టహాసంగా జరుపుకున్నారు.మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సురేష్, ఎంపీడి ఓ కార్యాలయంలో జయరాం నాయక్, నవాబుపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గీతారాణి, సుధాకర్, మరియు మండల వ్యాప్తంగా గ్రామపంచాయతీల్లో తెలంగాణ రాష్ట్ర జెండాను ఘనంగా ఆవిష్కరించారు.అనంతరం జాతీయ పతాకాన్ని ఎగురవేసి, ప్రజలకు శుభాకాంక్షలను తెలిపారు. మండల నాయకులు ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని వివరించారు. రాష్ట్రం ఆవిర్భవించి రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా పయనిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు డిప్యూటీ తహసీల్దార్ సువర్ణ,ఏపీఎం శ్రీహరి, ఏపీవో జ్యోతి, మండల సీనియర్ అసిస్టెంట్లు జూనియర్ అసిస్టెంట్లతో పాటు నవాబుపేట సర్పంచ్ గీతారాణి డిప్యూటీసర్పంచ్ అజార్‌అలీ ,మండల నాయకులు ఏఎంసీ చైర్మన్ హరలింగం, వైస్ చైర్మన్ తులసి రామ్‌నాయక్, యువజన అధ్యక్షులు నీలకంటం,డిసిసి ప్రధానకార్యదర్శి బంగ్లా రవీందర్, జనరల్ సెక్రెటరీలు బంక వెంకటయ్య, ఆనంద్, శిర్ప సత్యం, శివకుమార్ బంక అంజన్ కుమార్, పుట్ట ఆంజనేయులు,నరేష్,ఎరుకలి రాములు, మెండే శీను, తదితరులు పాల్గొన్నారు.

అమరుల త్యాగఫలమే తెలంగాణ

చిన్న చింతకుంట, జూన్ 2 ప్రభాతవార్త : ఎందరో అమరవీరుల త్యాగఫలమే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిందని తహసీల్దార్ ఎల్లన్న అన్నారు. మంగళవారం 13వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట జాతీయ జెండాను తహసీల్దార్ ఎల్లన్న ఎగురవేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో అమరులైన వీరులను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలన్నారు.మండల పరిషత్ ఎదుట ఎంపీడీవో లక్ష్మీ నర్సింహులు, ఎంఎంఎస్ కార్యాలయం ఎదుట ఏటీఎం నాగమణి, వ్యవసాయ కార్యాలయం ఎదుట ఏవో రాజేష్ ఖన్నా, పోలీస్ స్టేషన్ లో కృష్ణ ఓబుల్‌రెడ్డి,మండల వనరులభవనంలో ఎంఈఒ మురళీకృష్ణ, ప్రభుత్వఆసుపత్రి వైద్యురాలు శిరీష,ఆయా గ్రామ సచివాలయాల ఎదుట సర్పంచులు జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఆయా రాజకీయ పార్టీల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కెటిదొడ్డిలో..

కెటిదొడ్డి జూన్ 2, ప్రభాతవార్త: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా మంగళవారం మండల కేంద్రము లో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కరుణాకర్, ఎంపీ డిఓ కార్యాలయంలో ఎంపీడీఓ రమణరావు, పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ పి.శ్రీనివాసులు, అగ్రికల్చర్ కార్యాలయంలో ఏఓ రాజవర్ధన్ రెడ్డితో పాటుగా వివిధ ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో జెండా ఎగురవేసి తెలంగాణ విశిష్టతను వివరించారు. గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్లు పంచాయతీ సెక్రటరీ జెండాఎగరవేశారు.ఈకార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ శివశంకర్,,రెవెన్యూ సిబ్బంది,ఎంపీఓ,ఎంపిడిఓ సిబ్బంది, నాయకులు, వార్డు సభ్యులు, పారిశుద్ధ్య కార్మికులు,తదితరులు పాల్గొన్నారు.

గద్వాలలో..

గద్వాల జూన్ 2,ప్రభాతవార్త :తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా మల్దకల్ మండలం పెద్దపల్లి గ్రామపంచాయతి కార్యాలయంలో గ్రామసర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్‌రెడ్డి గ్రామస్థులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ వేడుకలను ఘనంగా జరుకున్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శిరీష రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం జూన్2వ తేదీన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ అవతరణ దినోత్సవం ఎంతో ఘనంగా జరుపుకోవాలన్నారు. అదే విధంగా దశాబ్దాల సుదీర్ఘ పోరాటాలు అమరవీరుల త్యాగాల ఫలితంగా 2014 జూన్ 2న భారతదేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ ప్రత్యేకంగా అవతరించిందని తెలిపారు.. ఈ చారిత్రక దినం రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు స్వయం పాలనకు ప్రతీక అని అన్నారు. అనంతరం పంచాయతి సిబ్బందికి డ్రెస్ కోడ్ కిట్టు లను పంపిణీ చేశారు. అలాగే గ్రామస్థులకు ఇంటి పరిసర ప్రాంతంలో స్వంతంగా కూరగాయలు పండించడం కొరకు కూరగాయ విత్తనాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్, ఏపీఎం, సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డ్ సభ్యులు,ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్, ఆశ వర్కర్,గ్రామస్థులు, యువత తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలంగాణ దినోత్సవ వేడుకలు..

గద్వాల జూన్ 2,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని బీరెల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామసర్పంచ్ గౌనికవిత రాధాకృష్ణ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు అనంతరం తెలంగాణ గీతం,జాతీయగీతం ఆలపించిన విద్యార్థి విద్యార్థులను అభి నందించి వారికి బహుమతులు అందజేశారు. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం గ్రామపరిశుభ్రతకోసం నిరంతరం కృషిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలను గుర్తిస్తూ వారికి యూనిఫారం, సేఫ్టీ షూస్, గ్లోవ్స్,సబ్బులు,కొబ్బరి నూనె, డెటాల్ బాటిల్స్, మాస్కు లు ,ఇతర భద్రతా సామాగ్రిని వారికి పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నాయుడు, గ్రామపంచాయతీ సెక్రటరీ కిష్టన్న, గ్రామ పంచాయతీ సభ్యులు సత్యమ్మ, మాసుంబి ,గడ్డం రాముడు, కావేరి, గొల్ల బండ్లయ్య,జములమ్మ, కవిత గ్రామ మాజీ సర్పంచి, జయన్న, మాజీ ఎంపీటీసీ సభ్యులు రాధా బీచుపల్లి, నీలేశ్వర్ రెడ్డి, పురుషోత్తం, పిఏసిఎస్ సభ్యులు వెంకటరత్నమ్మ, విద్యా కమిటీ చైర్మన్ లక్ష్మి , గ్రామ వి ఏ ఓ తులసి, మహిళా సంఘం సభ్యులు, యువకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

అమరచింతలో..

అమరచింత జూన్2, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం అమరచింత మండలంలోని ఘనంగా జరిగాయి. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సందర్భంగా అమరచింత మండల తహసీల్దార్ కార్యాలయం దగ్గర మండల తహసిల్దార్ రవికుమార్, ఎంపీడీవో కార్యాలయం ఎంపీడీవో శ్రీనివాసులు, అమరచింత మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ నదీమ్, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ స్వాతి, వ్యవసాయ కార్యాలయంలో ఏవో అరవింద్, మహిళా సమైక్య భవనంలో ఏపీఎం వెంకటప్ప జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అలాగే ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో ఆయా ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. మండలంలోని అన్ని గ్రామపంచాయతీ లతోపాటు అంగన్వాడీ కేంద్రాల దగ్గర ఆయా శాఖలకు సంబంధించిన సర్పంచులు, అంగన్వాడిటీచర్లు జాతీయజెండాలను ఆవిష్కరించారు.అమరచింత పట్టణంలోని టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బస్టాండులో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ ఘనంగా జరుపుకున్నారు.ఈకార్యక్రమంలో వివిధ రాజకీయనాయకులతో పాటు అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మల్దకల్‌లో..

మల్దకల్ జూన్ 2, ప్రభాతవార్త: తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా మల్దకల్ మండలం పెద్దపల్లి గ్రామపంచాయతి కార్యాలయంలో పెద్దపల్లి గ్రామ సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి.. గ్రామస్థులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.. అనంతరం శిరీష రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం జూన్ 2వ తేదీన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ అవతరణ దినోత్సవం ఎంతో ఘనంగా జరుపుకుంటారన్నారు.. అదే విధంగా దశాబ్దాల సుదీర్ఘ పోరాటాలు అమరవీరుల త్యాగాల ఫలితంగా 2014 జూన్ 2న భారతదేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ ప్రత్యేకంగా అవతరించిందని తెలిపారు.. ఈ చారిత్రక దినం రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు స్వయం పాలనకు ప్రతీక అని అన్నారు..అనంతరం పంచాయతి సిబ్బందికి డ్రెస్ కోడ్ కిట్టు లను పంపిణీ చేశారు.. అలాగే గ్రామస్థులకు ఇంటి పరిసర ప్రాంతంలో స్వంతంగా కూరగాయలు పండించడం కొరకు కూరగాయ విత్తనాలు అందజేశారు..ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ,ఉపసర్పంచ్, వార్డ్ సభ్యులు,ఉపాధ్యా యులు, అంగన్వాడీ టీచర్, ఆశ వర్కర్,గ్రామస్థులు, యువత తదితరులు పాల్గొన్నారు..

పెద్దమందడిలో..

పెద్దమందడి, జూన్ 2 ప్రభాతవార్త : పెద్దమందడి మండల కేంద్రంలోని మంగళవారం తహసీల్దార్ కార్యాలయం పై జాతీయ జెండాను తహసీల్దార్ మల్లికార్జున్, ఎంపీడీవో కార్యాలయంపై ఎంపీడీవో పరిణాత జెండాను ఎగరవేశారు. సింగిల్ విండో కార్యాలయం పై సింగిల్ విండో కార్యాలయం అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, సమైక్య భవనంలో గ్రామ కార్యాలయంలో సర్పంచ్ గంగమ్మ రవి, పోలీస్ స్టేషన్లో ఎస్సై జలంధర్ రెడ్డి జెండాను ఎగరవేశారు. గ్రామాలలో వివిధ గ్రామపంచాయతీ కార్యాలయాలలో ఆయా గ్రామ సర్పంచులు జెండాను ఎగురవేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలోని వనపర్తి జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ము వెంకటస్వామి, వివిధ శాఖ అధికారులు రెవెన్యూ సిబ్బంది,గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రేవల్లిలో..

రేవల్లి,జూన్2 ప్రభాతవార్త :రేవల్లి మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం తహసిల్దార్ కార్యాలయంలో జాతీయ జెండాను సరస్వతి,ఎంపీడీవో కార్యాలయం పై ఎంపీడీవో కీర్తన జెండాను ఎగరవేశారు. సింగిల్ విండో కార్యాలయంపై సింగిల్ విండో కార్యాలయం చైర్మన్ రఘు యాదవ్, పోలీస్ స్టేషన్లో ఎస్సై రజిత జెండాను ఆవిష్కరించారు. గ్రామాలలో వివిధ గ్రామపంచాయతీ కార్యాలయాలలో జెండాను ఎగురవేశారు. ఈకార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

శ్రీరంగాపూర్‌లో..

శ్రీరంగాపూర్, జూన్ 2 ప్రభాతవార్త : శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో, మండలంలోని అన్ని గ్రామాలలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ నందు ఎస్సై హిమబిందు,తహసిల్దార్ కార్యాలయంలో వరలక్ష్మి, గ్రామపంచాయతీ నందు సర్పంచ్ మద్దిలేటి జెండాను ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడి ప్రాణత్యాగాలు చేసిన అమరవీరులకు నివాళులు అర్పించి తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని స్మరించుకోవడం జరిగింది. శ్రీరంగాపూర్ గ్రామపంచాయతీ సిబ్బంది అందరికీ బట్టలను, సబ్బులను గ్రామ సర్పంచ్ మద్దిలేటి, ఉపసర్పంచ్ కళ్యాణ్ కారి కాజా వితరణ చేయడం జరిగింది.

ఆత్మకూరులో...

ఆత్మకూరు జూన్ 2,ప్రభాతవార్త: మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంతోపాటుగా ఆత్మకూరు మండలంలోని వివిధ గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ చైర్ పర్సన్ నాగమణి ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఎంపీడీవో శ్రీపాదిరెడ్డి తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో జెకె మోహన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయ ఆవరణలో సీఐ మహేశ్వర్ తదితరులు రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని మూలమల్ల గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భీమన్న చర్ల గ్రామంలో టీఆర్ఎస్ పార్టీ నాయకులు మాసన్న కత్తేపల్లి మరియు ఆరేపల్లి తదితర గ్రామాలలో ఆయా గ్రామాల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావదినోత్సవ సందర్భంగాజెండాను ఆవిష్కరించి ఘనంగా జరుపుకున్నారు.ఈకార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



కార్మికులకు బట్టలు అందజేస్తున్న దృశ్యం

పెద్దమందడి తహసిల్దార్ కార్యాలయం పై జాతీయ జెండాను ఎగరవేసిన తహసిల్దార్ మల్లికార్జున్

రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో నాయకులు

జెండాని ఎగురవేసి సెల్యూట్‌చేస్తున్న తహసిల్దార్

జాతీయ జెండాను ఆవిష్కరించిన తహశీల్దార్

పంచాయతీ సిబ్బందికి డ్రెస్ కోడ్ కిట్టులను అందజేస్తున్న సర్పంచ్ శిరీష

యూనిఫామ్ అందజేస్తున్న సర్పంచ్ కవితా రాధకృష్ణరెడ్డి

జాతీయ జెండాని ఆవిష్కరిస్తున్న మున్సిపల్ కమిషనర్ నదీమ్

జెండా ఎగురవేస్తున్న గ్రామ సర్పంచ్ అల్వాల శిరీష

కార్యాలయ ఆవరణలో జెండా ఆవిష్కరణ చేస్తున్న చైర్పర్సన్ నాగమణి

ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం : మంత్రి జూపల్లి కృష్ణారావు

మహబూబ్‌నగర్, జూన్ 2, ప్రభాతవార్త: ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లికృష్ణారావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా, మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుఅమరవీరుల స్తూపం వద్ద పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని అన్నారు. వారి పోరాటస్ఫూర్తి వల్లే నేడుమనకు స్వరాష్ట్ర ఫలాలు అందుతున్నాయని, అమర వీరుల ఆశయాలకు అనుగుణంగా తెలంగాణను సుభిక్షంగా తీర్చిదిద్దడమే వారికి మనం ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. రాష్ట్రం సాధించిన ప్రగతిలో అమరవీరుల బలిదానం ఎప్పటికీ గుర్తుండిపోతుందని, వారి ఆశయ సాధన కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని మంత్రి జూపల్లి స్పష్టం చేశారు.

సోనియా గాంధీ చొరవతోనే తెలంగాణ రాష్ట్రం సాకారం: ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి ,జూన్ 2 ప్రభాతవార్త: తెలంగాణ ప్రజల దశాబ్దాల ఆకాంక్షను గౌరవిస్తూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం చిరస్మరణీయమని వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ తెలంగాణ రాష్ట్రం సాధించుకునేందుకు ఎందరో విద్యార్థులు ఆత్మబలి దానం చేసుకున్నారు.తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక పది సంవత్సరాలు గత పాలకుల పాలనలో రాష్ట్రం అప్పులకుప్పగా మారిపోయిందన్నారు. గత రెండు న్నర సంవత్సరాల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్రం అభివృద్ధి పథం లోముందుకెళుతుందని నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు .కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కదిరె రాములు,పట్టణ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మక్తల్ టౌన్, జూన్2 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మఖ్తల్ నారాయణపేట ఎక్స్ రోడ్డులో బిఆర్ఎస్ పార్టీ జెండాను మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు దేవర మల్లప్ప, మాజీ మార్కెట్ చైర్మన్ నరసింహ గౌడ్ పట్టణ అధ్యక్షులు జుట్ల చిన్న హనుమంతు, మహిపాల్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గుప్తా, మాజీ వార్డ్ కౌన్సిలర్లు జగ్గలి రాములు,మొగులప్ప,మన్నాన్ బండారి ఆనంద్,అశోక్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు,ముఖ్యనాయకులు,యువనాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

జాతీయ జెండా ఎగురవేసిన మంత్రి వాకిటి శ్రీహరి

మక్తల్, జూన్ 2 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్క రించుకొని మక్తల్ పట్టణంలోని నారాయణపేట క్రాస్ రోడ్ వద్ద మంగళవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు.రాష్ట్ర క్రీడ,పాడి పరిశ్రమాభివృద్ధి, పశు సంవర్థక, మత్స్య, యువజన సేవల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి జాతీయ జెండాను ఎగురవేసి వేడుకల్లో పాల్గొన్నారు. చౌరస్తా వద్ద తెలంగాణ అమరవీరులకు ఘన నివాళులు అర్పించిన అనంతరం మంత్రి మాట్లాడుతూ, "తెలంగాణ రాష్ట్ర సాధనలో 1200 మందికి పైగా అమరులయ్యారు. వారి త్యాగాలను మరువరాదు. తెలంగాణ పునర్నిర్మాణంలో మనమందరం పునరం కితం కావాలి" అని పిలుపునిచ్చారు. నారాయణపేట చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన మానవహారంలో మంత్రి పాల్గొన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులను మంత్రి వాకిటి శ్రీహరి ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో మక్తల్ మున్సిపల్ చైర్‌పర్సన్ వాకిటి మానస హన్మంతు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు బాలకృష్ణ రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కల్వకుర్తి, జూన్2 ప్రభాతవార్త: ఉద్యమ పునాదుల మీద ఏర్పడిన తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధిపరుస్తూ అన్ని వర్గాలకు నూతన రాష్ట్ర ఫలాలను అందించేందుకు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి దేశానికి తెలంగాణను ఆదర్శ వంతంగా చూయిస్తున్న ఘనత ముఖ్యమంత్రి సీఎం రేవంత్‌రెడ్డిదేనని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కల్వకుర్తి నియోజక వర్గంలోని అన్ని మండల కేంద్రాలు, గ్రామాల్లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆనందోత్సవాల మధ్య నిర్వహించారు. ఆయా కార్య క్రమాలకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బృంగి రత్నమాల ఆనంద్‌కుమార్,మాజీ సర్పంచ్‌లు బృంగి ఆనంద్‌కుమార్, యెన్నం భూపతిరెడ్డి, సుదర్శన్‌రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, సంజీవ్‌కుమార్‌యాదవ్ తదితరులు ఉన్నారు.

అచ్చంపేట,జూన్ 2 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు పట్టణంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. పట్టణంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో జండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ పాల్గొన్నారు. పట్టణంలో ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో యాదగిరి జెండా ఎగురవేశారు. అదేవిధంగా తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సైదులు జెండా ఎగురవేసి ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు.ఈ వేడుకల్లో మాజీ మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, గోపాల్ రెడ్డి, రామనాథం వివిధ మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మద్దూరు, జూన్2 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మద్దూరు పట్టణంలో మంగళవారం వివిధ ప్రభుత్వ శాఖలు, కార్యాలయాల్లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికా రులు, ప్రజాప్రతినిధులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ ఢిల్లీ కార్ సరస్వతి జనార్దన్, పీఏసీఎస్ చైర్మన్ గూళ్ల నర్సింహులు, వార్డు కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు, మద్దూరు పట్టణ అధ్యక్షుడు జీడీ వెంకటరాములు,నరసింహులుగౌడ్, నాయకులు కూని సంజీవ్, రెనివట్ల శ్రీనివాస్‌రెడ్డి, వీరేష్‌గౌడ్, చెన్నారెడ్డి, రమేష్ నాయక్ పాల్గొన్నారు.

బిజినేపల్లి, జూన్2 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. రాష్ట్ర సాధన పోరాటంలో అసువులు బాసిన అమరవీరుల త్యాగాలను స్మరించు కుంటూ నివాళులు అర్పించారు.తహసిల్దార్ మునీరుద్దీన్, ఎంపీడీవో కథలప్ప, ఎస్సై షంషుద్దీన్, డిప్యూటీ తహసిల్దార్ చిక్కుడు రవికుమార్ ,వ్యవసాయ అధికారి కమల్ కుమార్, ఏపిఎం ఈశ్వర్, పిఏసిఎస్ చైర్మన్ బాలరాజ్ గౌడ్, పిఆర్ డిఈ జవహర్‌బాబు,ఎంఈఓ తిరుపతయ్య, విద్యుత్ ఏఈ శ్రీనివాసాచారి ఆయా కార్యాలయాలపై త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అన్ని గ్రామాల గ్రామ పంచాయతీల వద్ద సర్పంచులు ఆలేటి సుగుణమ్మ, మిద్దె ఇందిరా, జాలంనాగయ్యయాదవ్,ఉప్పలమోని లక్ష్మమ్మ,జంగిటి కోటేశ్వర్, నరసింహారెడ్డి ,అబ్బరాములు, గడ్డంపల్లి ప్రశాంత్ రెడ్డి, నాగోలు నాగిరెడ్డి, సురభిఉమారాణి, డి ప్రణీత , మారేపల్లి శివలీల, పిట్టల చంద్రకళ, ఏటవాళి సరోజనమ్మ, ఎండి జైనలాబుద్దిన్,ఆంజనేయులు, పిట్టలజ్యోతి,మట్టఇందిరమ్మ, లేట్ల బాల స్వామి, బోనాసి రామకృష్ణ, కొంగరి శంకర్, పానుగంటి మాధవి, మునీందర్ నాయక్, వి.జ్యోతి, రాత్లావత్ రామచందర్, ఇస్లావత్‌పూల్యానాయక్,రాత్లావత్ సక్రు, మూడవత్‌గోపాల్, మూడవత్ కృష్ణ,కే.బుజ్జి,రాత్లావత్ విజయ, వర్త్యవత్ గోరి ,కేతావత్‌లలిత,కేతావత్‌సరోజ,పాత్లావత్‌సాలి అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

గద్వాల జూన్2, ప్రభాతవార్త: గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హను మంతు నాయుడు ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుకున్నారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా అలంపూర్ ఎమ్మెల్యేవిజయుడు హాజరై,జాతీయ జెండాను, పార్టీ పతకాన్ని ఆవిష్కరిం చారు.ఈకార్యక్రమంలో నాగర్‌దొడ్డి వెంకట్రాములు, వెంకటేశ్వరరెడ్డి, జి.రాఘవేంద్రరెడ్డి, కోటేష్,పటేల్ జనార్దన్‌రెడ్డి, అంగడి బసవరాజ్, శ్రీనివాస్ గౌడ్,కౌన్సిలర్లు పులిపాటి వెంకటేష్, దుబన్న,చంటన్న,గువ్వల గోపాల్, నరసింహులు,లత రామకృష్ణ,కమ్మరి సునీతా రాము,మోహన్ యాదవ్, బీచుపల్లి,గంజిపేటరాజు,కురవ పల్లయ్య,వెంకటేష్ నాయుడు, శ్రీరాములు, బొప్పాల శ్రీనివాసులు,భాస్కర్ యాదవ్,హరి,కృష్ణ,రజిని బాబు, అఖిల్, ముని,రఘునాయుడు,రవి,మాలిక్,అఫ్సర్, బాబు,రాము, తిమ్మప్ప, మహేష్,పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

వంగూరు, జూన్ 2 ప్రభాతవార్త: ఎందరో అమరుల త్యాగాల పునాదులపై ఏర్ప డిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పల్లె పల్లెనా ఘనంగా నిర్వహించారు. ఉద్యమ సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా మేము చనిపోయిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితేచాలు అని జై తెలంగాణ నినాదంతో ప్రాణాలను విడిచిన అమరులను యాది చేసుకుంటూ స్వరాష్ట్ర వేడుకలను నిర్వహించారు. వంగూరు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో తహసిల్దార్ మురళీమోహన్, మండల పరిషత్ కార్యా లయ ఆవరణలో ఎంపీడీవో బ్రహ్మచారి, గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ పురుగుల యాదయ్య, స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఎస్ఐ మాధవరెడ్డి, మండల మహిళా సమైక్య కార్యాలయంలో మండల అధ్యక్షురాలు నర్మదా జనార్ధన్‌లతో పాటువివిధ శాఖల కార్యాలయాలలో అధికారులు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచులు జాతీయ జెండాను ఎగరవేసి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు.

భూత్పూర్,జూన్ 2,ప్రభాతవార్త : రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ ప్రజాపాలన సాగిస్తోందని,గడిచిన రెండున్నరే ళ్లలో సుభిక్షమైన ప్రగతిపాలన చేస్తోందని దేవరకద్ర ఎమ్మెల్యే గవినోళ్ల మధుసూధన్‌రెడ్డి అన్నారు.తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మున్సిపాలిటీలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ గత పదేళ్లలో బీఆర్ఎస్ రాష్ట్రంలో దౌర్భాగ్య పాలన సాగించిందని విమర్శించారు.దోచుకో..దాచుకో అన్న చందంగా బీఆర్ఎస్ నాయ కులు ప్రాజెక్టుల పేరిట లక్షల కోట్లు దండుకుని రాష్ట్రాన్ని అప్పుల పాల్జేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ముడావత్ బాలకోటి,కమిషనర్ నరేష్‌బాబు,మేనేజర్ రమేష్‌నాయక్,పట్టణకాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,మాజీ ఎంపిపి కదిరె శేఖర్‌రెడ్డి,కౌన్సిలర్లు కెండ్యాల పద్మ(ఐదోవార్డు),కెండ్యాల శ్రీనివాసులు (ఆరోవార్డు), పాల్యావత్ లాల్యా నాయక్(మూడోవార్డు), లత(ఏడోవార్డు) చంద్రకళ (తొమ్మిదోవార్డు)లతో పాటు కోఆప్షన్ సభ్యులు కోరె పవన్‌కుమార్ (అమిస్తాపూర్) ,అఫ్రోజ్(అమిస్తాపూర్)లతో పాటు కాంగ్రెస్ నాయకులు గోవర్ధన్‌గౌడ్, ఎండి జమీల్,కెండ్యాల నరేందర్,కెండ్యాల రాజేష్‌కుమార్,బోరింగ్ నర్సింహులు,గడ్డం ఎల్లప్ప,బజార్ పరుశురాం,గడ్డం యాదయ్య,పులగుర్ల మల్లేష్, రవీందర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి,మేకల వేణు,తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెల్దండ, జూన్ 2 ప్రభాతవార్త: సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి దక్కాలన్నదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. వెల్దండ మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో తెలంగాణఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగామండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ వద్ద రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి, తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ కార్తీక్ కుమార్, సీఐ కార్యాలయం వద్ద సిఐ రఘువీర్ రెడ్డి, స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ యుగేందర్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్యాగౌడ్,బీసీ హాస్టల్‌వద్ద వార్డెన్ శ్రీరామ్, విద్యుత్ కార్యా లయం వద్ద ఏఈ వెంకటేశ్వర్ గౌడ్, వ్యవసాయ కార్యాలయం వద్ద ఏఓ శోభా రాణి, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీఓ కృష్ణయ్య, మహిళా సమైక్య కార్యాల యం వద్ద ఏపీఎం జయమాలినిలు జాతీయ జెండాలను ఎగురవేశారు. కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు యెన్నం భూపతిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా సంజీవ్ యాదవ్, సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరికిషన్‌నాయక్, కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్ రెడ్డి, క్యాసారపు వెంకటయ్య, శ్రీనివాస్ యాదవ్, హమీద్, పుల్లయ్య, కృపానందం, మల్లయ్య, ఉప సర్పంచ్ శ్రీను ముదిరాజ్, రంగనాథం, భరత్ గౌడ్, కిష్టాలు తదితరులు ఉన్నారు.

దామరగిద్ద, జూన్ 2 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని దామరగిద్ద మండలంతో పాటు పలు గ్రామాల్లో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీ లు, రాజకీయ పార్టీ కార్యాలయాల్లో జాతీయ పతాకం, తెలంగాణ రాష్ట్ర పతా కాలను ఆవిష్కరించి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు పాల్గొని తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరుల సేవలను స్మరించుకున్నారు.

కృష్ణ, జూన్2 ప్రభాతవార్త: కృష్ణ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అవ తరణ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, పోలీస్ స్టేషన్‌తో పాటు వివిధ ప్రభుత్వ శాఖల కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. అఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్,ఎంపీడీవో విజయలక్ష్మి,ఎస్సై నవీద్,వివిధ శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

మదనాపురం, జూన్ 2 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ గ్రామాల మండల ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రభుత్వ స్కూల్లో మంగళవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మదనాపురం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాజు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ప్రసన్నకుమారి, పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఎస్ఐ జగదీశ్వర్ జాతీయ జెండాను ఎగురవేసి రాష్ట్ర ప్రజలకు తెలంగాణ ఆవిర్భావదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు,ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు పాల్గొని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు.

దేవరకద్ర, జూన్2 ప్రభాతవార్త: దేవరకద్ర మండలంలోని తహసిల్దార్ కార్యాల యం, మండల ప్రజా పరిషత్ కార్యాలయం, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం. మున్సిపల్ కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని వివిధ కార్యాలయాలలో జాతీయ జెండాను ఆవిష్కరించిన దేవరకద్ర తహసి ల్దార్ హర్షద్ , ఎంపీడీవో శ్రీనివాస్ రావు,మున్సిపల్ చైర్మన్ దమయంతి ,వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి, కౌన్సిలర్లు. ఈ సందర్భంగా మండల పరిధిలో పని చేస్తున్నపారిశుధ్య కార్మికుల ఆరోగ్యరక్షణకు మున్సిపల్ యంత్రాంగం ఎల్లప్పుడు మొదటి ప్రాధాన్యత ఇస్తుందని మున్సిపల్ చైర్మన్ దమయంతి ,వైస్ చైర్మన్

అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

ఉద్యమకారులను సన్మానిస్తున్న మంత్రి వాకిటి శ్రీహరి

జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

భూత్పూర్ మున్సిపాలిటీలో జాతీయ జెండానెగురవేస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

యుగంధర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యాలయాల సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, జిపిఓ లు, మండల కార్యదర్శిలు పాల్గొన్నారు.

చిన్నంబావి, జూన్ 2 ప్రభాతవార్త : ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితంగా ఫలించిన రాష్ట్రం తెలంగాణ అని పలువురు పేర్కొన్నారు. మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఆదర్శ గౌడ్, తహసిల్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో, కొప్పునూరు పిఏసిఎస్ కార్యాలయంలో నరసింహారెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించి అమరవీరులను స్మరించుకొని ఆవిర్భావ వేడుకలను నిర్వహించారు.అలాగే మండల పరిధిలోని కొప్పునూర్, పెద్ద మారు, పెద్ద దగడ, అమ్మాయి పల్లి, లక్ష్మీ పల్లి, వెలగొండ, చిన్నంబావి తదితర గ్రామాలలో ఆయా గ్రామాల సర్పంచుల ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించి తెలంగాణ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చిన్నంబావి చౌరస్తాలో మండల పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయా గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

రేవల్లి, జూన్2, ప్రభాతవార్త: రేవల్లి గ్రామంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నాయకులు కార్యకర్తలు జెండా కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ జడ్పీటీసీ బోర్ల భీమయ్య, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శివరామ్ రెడ్డి, ఉప సర్పంచ్ సుధాకర్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు ఎండి.ఖాజా పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంకూరి శాంతయ్య, అంకూరి బాల స్వామి (3 వార్డు నంబర్), సుమిత్రమ్మ, అంకూరి కృష్ణ, బోర్ల కృష్ణ, తప్పెట రాము, బోర్ల చిన్న భీమయ్య, గగ్గలపల్లి పరమేష్, కుంటోళ్ల లక్ష్మణ్, అంకూరి శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు నిత్యవసర సరుకులు పంపిణీ

లింగాల, జూన్2, ప్రభాతవార్త: పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేమని,వారు లేనిదే ప్రజారోగ్యం లేదని లింగాల సర్పంచ్ పూజారి ఈశ్వరమ్మ వెంకటయ్య అన్నారు.మంగళవారం తెలంగాణా ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని లింగాల గ్రామ సచివాలయ వద్ద జాతీయ పతాకాన్ని సర్పంచ్ పూజారి ఈశ్వరమ్మ వెంకటయ్య ఎగురవేశారు. అనంతరం గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు ఘనంగాసన్మానించి నిత్యావసర సరుకులను పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూజారి ఈశ్వరమ్మ వెంకటయ్య, ఉప సర్పంచ్‌నాయకపు వీరాస్వామి, పంచాయతీ కార్యదర్శి మల్లేష్, వార్డు సభ్యులు రాజు, వెంకటేష్, గుత్తి వెంకటయ్య పాల్గొన్నారు.

దహన సంస్కారాలకు ఆర్థిక సాయం

మదనాపురం, జూన్ 2 ప్రభాతవార్త: మండల పరిధిలోని అజ్జకొల్లు గ్రామానికి చెందిన పసుపుల సుబ్బమ్మ అనారోగ్యంతో మరణించడంతో మంగళవారం శ్రీవెంకటేశ్వర వడ్డెర కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో మృతురాలు కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేల దహన సంస్కారాలకు (అంత్యక్రియలు) ఆర్థిక సహాయాన్ని అందజేశారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు మన మధ్య లేకపోవడంచాలా బాధాకరం అని ఆయన చేసిన సేవలు కొనియాడారు,ఆమె మరణం తీరని లోటు అని అన్నారు. ఆర్థిక సహాయం అందించిన వారిలో సర్పంచ్ మల్లేష్, వార్డ్ నెంబర్ బాలకృష్ణ,వడ్డే బాలవర్ధన్, వడ్డే శ్రీను,వడ్డే రాజు,వడ్డే గోపాల్, తుంపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పెద్దమందడి నూతన తహసీల్దారుగా మల్లికార్జున్

పెద్దమందడి, జూన్ 2 ప్రభాతవార్త: పెద్దమందడి మండల కేంద్రానికి నూతన తహసిల్దారుగా మల్లికార్జున్ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఉన్న తహసిల్దార్ పాండు నాయక్ ప్రమోషన్‌తో నాగర్ కర్నూల్ జిల్లాకు బదిలీ అయ్యారు.పెద్దమందడి తహసిల్దార్ కార్యాలయంలో మల్లికార్జున్ పదవి బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా నూతన తహసిల్దార్ మల్లికార్జున మాట్లాడుతూ ప్రైవేటు సిబ్బంది అందరూ సహకరించాలన్నారు.సమయపాలన పాటించాలి మండల సిబ్బందికి రైతులకు అందుబాటులో ఉండి సేవలు అందించాలన్నారు.

ఫ్లై ఓవర్ నిర్మాణ పనులలో కార్మికుల పట్ల నిర్లక్ష్యం

భద్రత ప్రమాణాలు పాటించకపోవడంతో గాయాల పాలైన కార్మికుడు

బాలానగర్ జూన్2 ప్రభాతవార్త: బాలానగర్ మండల కేంద్రంలోని ఫ్లై ఓవర్ నిర్మాణ పనులలో కార్మికుల పట్ల భద్రతాపరమైన నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. అస్సాం రాష్ట్రానికి చెందిన ఫ్లైఓవర్ కార్మికుడు రెహమాన్ (22) ప్రమాదవశాత్తు ఫ్లైఓవర్ పైనుంచి కింద పడ్డాడు. ఈ ప్రమాదంలో యువకుడి చేయి విరిగి, తలకు బలమైన గాయం కావడంతో చికిత్స కోసం శంషాబాద్ రెయిన్‌బో ఆస్పత్రికి తరలించినట్లు సమాచారం. ఫ్లైఓవర్ కాంట్రాక్టర్ పనులను దాదాపు రెండు సంవత్సరాలుగామందకొడిగా చేస్తున్నారని, కార్మికులు, ప్రయాణికుల భద్రత పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

ప్రభుత్వం పేదల ఇళ్ల స్థలాల కోసం కేటాయించిన భూమి ఆక్రమణ

తహసీల్దార్ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తుల ధర్నా

బాలానగర్ జూన్2 ప్రభాతవార్త: బాలానగర్ మండలంలోని నేరళ్లపల్లి గ్రామంలో ప్రభుత్వం పేదల ఇళ్ల స్థలాల కోసం కేటాయించిన భూమిని ఆక్రమించారని ఆరోపిస్తూ..కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు మంగళవారం బాలానగర్ తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని సర్వే నంబర్ 42 లో ఉన్న 1.20 గుంటల ప్రభుత్వ భూమిని బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఓ నాయకుడు తమ వారసత్వ భూమిగా పేర్కొంటూ ఆక్రమించుకున్నారని ఆరోపించారు. గతంలో ప్రభుత్వం పేదల ఇళ్ల స్థలాల కోసం కేటాయించిన భూమిపై అక్రమంగా హక్కులు పొందారని ఆరోపించారు. అధికారులు వెంటనే స్పందించి క్షేత్ర స్థాయిలోవిచారణ జరిపి, ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకో వాలని వారు డిమాండ్ చేశారు.ఈ ధర్నా కార్యక్రమంలో నేరళ్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీని నెరవేర్చిన సర్పంచ్ కర్రోళ్ల స్వప్నభాస్కర్

గోపాల్ పేట, జూన్ 2 ప్రభాతవార్త : ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నెరవేర్చుతూ గోపాలపేట గ్రామ సర్పంచ్ కర్రోళ్ల స్వప్న భాస్కర్ ఈదమ్మగడ్డ కాలనీ ప్రజల తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు.గ్రామంలోని ఈదమ్మగడ్డ కాలనీలో హనుమాన్ దేవాలయం సమీపంలో తీవ్ర నీటి కొరత నెలకొనడంతో కాలనీ వాసులు, వార్డు సభ్యులు సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యను వెంటనే గుర్తించిన సర్పంచ్ స్వప్న భాస్కర్ నూతన బోర్ మోటార్ ఏర్పాటు చేయించి ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించారు. బోర్ మోటార్ ఏర్పాటు అనంతరం కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వడ్డే గోపాల్, బాబు మేస్త్రీ, ఉప సర్పంచ్ కేశవులు,వార్డు సభ్యుడు చిన్నయ్య, జహంగీర్, రాగిరి శివ తదితరులుపాల్గొన్నారు.కాలనీ ప్రజలఅవసరాలకు వెంటనే స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించడంతో సర్పంచ్ స్వప్న భాస్కర్‌పై స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు.

ఆధునికీకరణ దిశగా మద్దూరు బస్టాండ్

పునర్నిర్మాణ పనులపై ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి సందర్శన

మద్దూరు, జూన్2, ప్రభాతవార్త: మద్దూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొత్త బస్టాండ్‌ను మంగళవారం రోజు ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, కొడంగల్ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి కలిసి సందర్శించారు. బస్టాండ్ ఆవరణను పూర్తిగా పరిశీలించి, పునర్నిర్మాణ పనులకు సంబంధించిన అంశాలపై అధికారులను స్థానిక నాయకులతో చర్చించారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలక్ష్యంతో బస్టాండ్‌ను ఆధునికీకరించేందుకు చర్యలు చేపడుతున్నామని, త్వరలో మద్దూరు బస్టాండ్ రూపురేఖలు పూర్తిగా మారనున్నాయని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా డిపో మేనేజర్ లావణ్య, పీఏసీఎస్ చైర్మన్ గూళ్ల నరసింహులు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జనార్ధన్, పట్టణ అధ్యక్షుడు జీడి వెంకట రాములు, కౌన్సిలర్ గోవిందు, నాయకులు శామప్ప, రియాజ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డికి కృతజ్ఞతలు

- జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహమ్మద్ నిజామోద్దీన్

కల్వకుర్తి, జూన్ 2 ప్రభాతవార్త: కల్వకుర్తి మండలం మార్చాల గ్రామానికి చెందిన ఖలీల్ పాషా గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అతని వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ.3,50,000 (మూడు లక్షల యాభై వేల రూపాయల) విలువైన లెటర్‌ఆఫ్ క్రెడిట్ (ఎల్.ఓ.సి)పత్రాన్ని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చేతుల మీదుగా ఖలీల్ పాషా కుటుంబసభ్యులకు అందజేశారు.ఈకార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, కల్వకుర్తి మండల పార్టీ అధ్యక్షులు బాల్ రెడ్డిలు పాల్గొని బాధితుడి కుటుంబానికి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ" ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు అనేక రకాలుగా కొండంత అండగా నిలుస్తోందన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ హరిదాసు,జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహమ్మద్ నిజామోద్దీన్, మార్చాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేశిరెడ్డి, రేష్మ, నాయకులు తలసాని వెంకట చల్మారెడ్డి, భారతి సుధాకర్ రెడ్డి, దస్తగీర్, దున్న భాస్కర్, జంగయ్య గౌడ్, కుర్మయ్య,మరియు మార్చాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చదువుతోనే అవరోధాలపై విజయం



జ్ఞాన ప్రతీక అవార్డు అందజేస్తున్న ఎంపిడిఓ

ధన్వాడ, జూన్ 2 ప్రభాతవార్త : ధన్వాడ మండలంలోని పాతపల్లి గ్రామంలో గ్రామ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జ్ఞాన ప్రతీక అవార్డు మహోత్సవంలో ఎంపీడీవో షేక్ అబ్జల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని, ఎన్ని అవరోధాలు ఎదురైనా చదువుతోనే పరిష్కారం సాధ్యమని పేర్కొన్నారు.పేదరికాన్ని జయించాలన్నా, జీవితంలో ఎదగాలన్నా విద్యే ప్రధాన మార్గమని అన్నారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ దశలు సువర్ణ అవకాశాలుగా భావించి కష్టపడి చదవాలని సూచించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు జ్ఞాన ప్రతీక అవార్డులు అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ టెరప్ప, సెక్రటరీ అనిత, హెడ్మాస్టర్ శ్రీలత, కమిటీ అధ్యక్షుడు కుజురత్ అలీ, కార్యదర్శి నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమం మా బాధ్యత : మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి



ఇన్సూరెన్స్ పత్రాలు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి

నారాయణపేట, జూన్ 2 ప్రభాతవార్త : నారాయణపేటజిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే యస్.రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఇన్సూరెన్స్ పత్రాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం తమ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూసమాజ హితం కోసం నిరంతరం శ్రమిస్తున్న జర్నలిస్టులకు భరోసా కల్పించాలనే ఉద్దేశంతో ప్రతి ఏడాది ఇన్సూరెన్స్ రెన్యూవల్ చేయిస్తున్నామని తెలిపారు. జర్నలిస్టులు, వారి కుటుంబాల సంక్షేమానికి తాము కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు.2017లో జరిగిన రోడ్డు ప్రమాద సమయంలో తమ కుటుంబానికి సహాయం చేసి, ఆసుపత్రి ఖర్చులను భరించి ప్రాణదానం చేసిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయన చూపిన మానవత్వాన్ని జీవితాంతం మరువలేమని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమానికి రాజేందర్‌రెడ్డి ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తున్నారని, ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం ప్రత్యేక చొరవ తీసుకున్న విషయాన్ని గుర్తు చేశారు. జర్నలిస్టులందరూ ఐక్యంగా ఉంటేనే తమ సమస్యలకు పరిష్కారం సాధ్యమవుతుందని, వృత్తి ధర్మాన్ని పాటిస్తూ సంఘటితంగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

సమస్యలుంటే ఆందోళన వద్దు

న్యాయ అవగాహన సదస్సులో జడ్జి ఇందిర

మహబూబ్‌నగర్ జూన్ 2 ప్రభాతవార్త : ఎలాంటి సమస్య ఎదురైనా ఆందోళన అవసరం లేదు అని ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందని జడ్జి ఇందిరా తెలిపారు. మహబూబ్ నగర్ పట్టణం లోని మహబూబ్ నగర్ ఫస్ట్ నవరత్నాలు శిక్షణా కేంద్రంలో మహిళలకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి కం, సీనియర్ సివిల్ జడ్జి డి ఇందిర న్యాయ సలహాలు సమస్యలపైన అవగాహన సదస్సును నిర్వహించారు. ఎప్పుడు కూడా తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని ఆమె సూచించారు. అలాగే చైల్డ్ మ్యారేజెస్ మరియు గృహహింస చట్టం, పోక్సో చట్టాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ ఫస్ట్ నవరత్నాలు శిక్షణా కేంద్రం పర్యవేక్షకులు గుండా మనోహర్, గి కృష్ణ ప్యానెల్ అడ్వకేట్, సెట్విన్ విజయ్ కుమార్, పారా లీగల్ వాలంటీర్లు రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మైనర్ బాలిక అపహరణ కేసులో
నిందితుడిపై ఫాక్సో, అట్రాసిటీ కేసు నమోదు

ధన్వాడ,జూన్ 2 ప్రభాతవార్త: నారాయణపేట జిల్లా ధన్వాడ మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన మైనర్ దళిత బాలికను అదే గ్రామానికి చెందిన ఖాదర్ అనే యువకుడు ప్రేమ పేరుతో మోసం చేసి తీసుకెళ్లిన ఘటన వెలుగులోకి వచ్చింది.ఈ ఘటనపై బాలిక తండ్రి సోమవారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా, నారాయణపేట పట్టణ డీఎస్పీ లింగయ్య ఆధ్వర్యంలో పోలీసులు విచారణ చేపట్టారు. ప్రాథమిక ఆధారాల మేరకు నిందితుడు బాలికనువివాహం చేసుకుంటానని మాయమాటలు చెప్పి తీసుకెళ్లినట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో పోలీసులు ఫాక్సో చట్టం ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేశారు. అనంతరం కోర్టులో హాజరుపరచగా రిమాండ్‌కు తరలించారు.

సకలజనుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

(మొదటి పేజీ తరువాయి)

నూతన రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్ళు పథకం,గృహజ్యోతి పథకం,రైతు భరోసా,రైతులకు భీమా,పేదలకు సన్న బియ్యం ,రైతన్నలకు 2 లక్షల వరకు రుణమాఫీ,భూ భారతిచట్టం, అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రైవేట్ ఆస్పత్రులకు దీటుగామౌలిక సదుపాయాలు కల్పనలాంటి ఎన్నో పథకాలను పేదల కోసం ప్రభుత్వం అందిస్తుదని తెలిపారు.ఈ సందర్భంగా వివిధ పాఠశాలల చిన్నారుల ద్వారా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీఆకట్టుకున్నాయి. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పర్యావరణ వారోత్స వాల్లో భాగంగా పర్యావరణ అవగాహనలో ప్రతిభ చాటిన వనపర్తి జడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్, కొత్తకోట జడ్పీహెచ్ఎస్ బాలికల, పెబ్బేరు కేజీబీవీ పాఠశాలలకు ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎస్పీ సునీత రెడ్డి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్, అదనపు ఎస్పీ రాజేష్ మీనా, ఏఆర్ అదనపు ఎస్పీవీరారెడ్డి, వనపర్తి మున్సిపాలిటీ ఛైర్పర్సన్ మాధవి, జిల్లా అధికారులు, వనపర్తి మార్కెట్ కమిటి ఛైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రైజింగ్ 2047తో
అభివృద్ధి లక్ష్యాల దిశగా రాష్ట్రం

(మొదటి పేజీ తరువాయి)

వసతులు, మహిళా సాధికారత,రైతుసంక్షేమం, యువతకు ఉపాధి అవకాశాల కల్పనవంటి అంశాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు మహాలక్ష్మి,రైతుభరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రుణమాఫీ, ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాల ద్వారా ప్రజలకు లబ్ధి చేకూరుతోందన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు స్వయం సహాయక సంఘాల ద్వారా పెట్రోల్ బంకులు, క్యాంటీన్లు, బస్సులనిర్వహణకు అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారునారాయణపేట జిల్లాలో రైతుభరోసా కింద రూ.421 కోట్ల పంపిణీ, 6,526 ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, మహిళాసంఘాలకు రూ.237 కోట్ల రుణాలు, రూ.58.54 కోట్లతో పట్టణాభివృద్ధి పనులు, రూ.4,725 కోట్లతో మక్తల్‌నారాయణపేటకొడంగల్ ఎత్తిపోతల పథకానికి పరిపాలన అనుమతులు మంజూరు చేసినట్లు వివరించారు జిల్లాలో విద్య, వైద్యం,తాగునీరు, విద్యుత్, పశుసంవర్ధక, చేనేత, మహిళా సంక్షేమం, రహదారులు,భద్రతతదితర రంగాల్లో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక,జిల్లా ఎస్పీ డా.వినీత్, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, డీఆర్వో రాజేశ్వరి, అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్, డీఎస్పీలు నల్లపు లింగయ్య, మహేష్, ఎస్‌డీసీ రాజేందర్ గౌడ్, ఆర్డీవో రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివ రెడ్డి, కలెక్టరేట్ ఏవో, అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు, రాజకీయ ప్రముఖులు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

రక్తపు మడుగుల్లో జాతీయ రహదారి

(మొదటి పేజీ తరువాయి)

ప్రయాణంలో ఇంటికి వస్తున్న క్రమంలో తాండ్ర గేటు సమీపంలో చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందగా, ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. అయితే గత 10 రోజుల క్రితం రాజు తల్లి మృతి చెందడంతో సోమవారం బండపల్లి రాజు తల్లి దశదినకర్మ కార్యక్రమాన్ని నిర్వహించి రాత్రి కల్వకుర్తి వెళ్లి తిరిగి వంగూరుకు వస్తున్న క్రమంలో తాండ్ర గేట్ సమీపంలో కార్ అదుపు తప్పి చెట్టుకు ఢీకొట్టడంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. రాజు మాత్రం ప్రాణాలతో ఉండటంతో వైద్య సేవల నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లోని ఓ ఆసుపత్రికి తరలించారు. సంఘటనపై కల్వకుర్తి పోలీసులు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

వంగూరులో విషాదం ఛాయలు : ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు యువకులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో వంగూరు మండల కేంద్రంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.గత పదిరోజుల క్రితం అదే కుటుంబంలో ఓ వ్యక్తి మరణించడం ఆమె దశదినకర్మ కార్యక్రమాన్ని ముగించుకున్న రోజే ఇద్దరు యువకులు మృతి చెందడంతో కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులను కంటతడి పెట్టించింది.మృతి చెందిన యువకులు వారి కుటుంబాలలో తల్లిదండ్రులకు ఒక్కగానొక్క కుమారులు కావడంతో చేతికొచ్చిన కొడుకులు కళ్ళముందే కాటికి పోవడంతో ఆ తల్లిదండ్రుల రోదన మిన్నంటాయి. ఇద్దరు యువకుల మృతదేహాలను ఒకే వాహనంలో శవయాత్ర నిర్వహిస్తుంటే గ్రామస్తులు సైతం కంటతడి పెట్టక తప్పలేదు.

సీఎం పర్యటనను విజయవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

అప్రమత్తంగా వ్యవహరించాలని,ప్రజాప్రతినిధులు మరియు అధికారుల మధ్య సమన్వయం మరింత మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని మంత్రి జూపల్లి సూచించారు.అదేవిధంగా ముఖ్యమంత్రి ప్రాజెక్టుల సందర్శన పనుల పురోగతి తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించే అవకాశం ఉందని అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. మహబూబ్‌నగర్ కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, ఎస్.పి డి జానకితో కలిసి వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ ఖుష్బూగుప్తా మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన వివరాలు వివరిస్తూ, మహబూబ్నగర్ జిల్లాలో కరివెన, ఉదండాపూర్ రిజర్వాయర్ల సందర్శన ఉంటుందని, సందర్శనకు కావలసిన ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు కలెక్టర్ మంత్రులకు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో ఎస్పి డి. జానకి, ఆర్‌డిఓ నవీన్, ఇరిగేషన్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలిపై లైంగిక దాడి

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా ఎస్పీ అభినందించి,రివార్డులను అందజేశారు.ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ..సమాజంలో మహిళల గౌరవం, భద్రతను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత. మహిళలపై జరిగే నేరాలను అత్యంత ప్రాధాన్యంతో తీసుకొని వేగంగా దర్యాప్తు చేసి నిందితులను శిక్షించే దిశగా పోలీసు శాఖ కట్టుబడి ఉంది.ప్రజలు అపరిచితుల మాటలను నమ్మి ఒంటరిగా వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలి.అనుమానాస్పద వ్యక్తులు లేదాసంఘటనలు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి.ప్రజల సహకారంతోనే నేరాల నియంత్రణ మరింత సమర్థవంతంగా సాధ్యమవుతుందరి జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ మీడియా సమావేశంలో వనపర్తి అదనపు ఎస్పీ రాజేష్ మీనా, వనపర్తి డిఎస్పి గిరిబాబు వనపర్తి సిఐ సుగంధరత్నం వనపర్తి రూరల్ ఎస్సై హృషికేష్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ వర్కర్లకు శానిటేషన్ కిట్ల పంపిణీ

దామరగిద్ద, జూన్ 2 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామంలోనిగ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు సర్పంచ్ కనికి రెడ్డి ఆధ్వర్యంలో శానిటేషన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి, పరిశుభ్రత కోసం నిరంతరం కృషి చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలను కొనియాడుతూ వారికి అవసరమైన శానిటేషన్ సామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సత్యనారాయణ, పీఏసీఎస్ చైర్మన్ పుట్టి ఈద్దప్ప,బీజేపీ నాయకులు గోపాలరావు, బీఆర్ఎస్ సోషల్ మీడియా మండల ఇంచార్జ్‌పుట్టిఅంజి,గ్రామనాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. పంచాయతీ సిబ్బంది ఈ కార్యక్రమాన్ని స్వాగతించి సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

డీజిల్ కొరత.. పెట్రోల్ బంకుల వద్ద బారులు

బంక్ వద్ద బారులు తీరిన జనం

మక్తల్, జూన్2 ప్రభాతవార్త: మక్తల్ పట్టణంతో పాటు మండల వ్యాప్తంగా గత రెండు రోజులుగా డీజిల్ కొరత తీవ్రంగా ఏర్పడటంతో పెట్రోల్ బంకుల వద్ద రైతులు, వాహనదారులు బారులు తీరారు.సోమవారం ఉదయం నుంచే పట్టణంలోని భారత్ పెట్రోలియం బంకు వద్ద వందలాది మంది డీజిల్ కోసం క్యాన్‌లతో పడిగాపులు కాస్తున్నారు.వానాకాలం సీజన్ ప్రారంభం కావడంతో దుక్కులు దున్నేందుకు ట్రాక్టర్లకు, నీళ్ల తోడేందుకు మోటార్లకు డీజిల్ అవసరం కావడంతో రైతులు పెద్ద సంఖ్యలో బంకులకు తరలివచ్చారు.బైక్‌లు, ఆటోలు, ట్రాక్టర్లతో పాటు క్యాన్‌లు, డ్రమ్ములు పట్టుకొని గంటల తరబడి లైన్లలో వేచి ఉన్నారు.అత్యవసర వాహనాలకూ ఇబ్బందులు: డీజిల్ కొరత కారణంగా అంబులెన్స్‌లు, ఆర్టీసీ బస్సులు, స్కూల్ బస్సులు సైతం ఇబ్బంది పడుతున్నాయి. అత్యవసర సర్వీసులకు ముందుగా డీజిల్ ఇవ్వాలని అంబులెన్స్ డ్రైవర్లు కోరుతున్నారు. అయితే బంకుల్లో సరిపడా స్టాక్ లేకపోవడంతో పరిమితంగానే డీజిల్ విక్రయిస్తున్నారు.రోజుకు ఒక్కో బంకుకు 23 ట్యాంకర్లు రావాల్సి ఉండగా, ప్రస్తుతం ఒక్క ట్యాంకర్ మాత్రమే వస్తోందని, దీంతో డిమాండ్‌కు సరిపడా సరఫరా లేదని బంకు నిర్వాహకులు చెబుతున్నారు. ఉన్న స్టాక్‌ను ఒక్కొక్కరికి 5 నుంచి 10 లీటర్లు మాత్రమే ఇస్తుండటంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ పనులు ఆలస్యమవుతున్నాయని, వెంటనే డీజిల్ సరఫరా పెంచి ఆదుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. జిల్లా అధికారులు స్పందించి డీజిల్ కొరతను నివారించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

మక్తల్‌లో డీజిల్ అయిపోయి ఆగిన టిప్పర్‌తో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడిన దృశ్యం

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వ కార్యక్రమాలు

(మొదటి పేజీ తరువాయి)

సంక్షేమంలో భాగంగా 58 వేల 113 మంది రైతులకు రూ.513 కోట్ల 99 లక్షల రుణమాఫీ, ఎకరానికి రూ.12 వేల చొప్పున రైతు భరోసా కింద 1 లక్ష 74 వేల 350 మంది రైతులకు రూ.157 కోట్ల 17 లక్షల సాయం అందించామని తెలిపారు. అలాగే రైతులు విక్రయించిన ధాన్యానికి 24 గంటల్లోనే చెల్లింపులు చేస్తూ, 76 కొనుగోలు కేంద్రాల ద్వారా 48 వేల 15 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 6 వేల 215 మంది రైతులకు రూ.105 కోట్ల 15 లక్షలు జమ చేసినట్లు తెలిపారు. సన్నరకం వరికి బోనస్‌గా 14,200 మంది రైతులకు రూ.48 కోట్ల 58 లక్షల 26 వేలు అందించినట్లు తెలిపారు. ఏప్రిల్-జూన్ 2026 కాలానికి జిల్లాలోని 1 లక్ష 89 వేల 210 రేషన్ కార్డుల పరిధిలో 6 లక్షల 72 వేల 70 మందికి 12,645 మెట్రిక్ టన్నుల ఉచిత సన్నబియ్యాన్ని ముందస్తుగా పంపిణీ చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపడుతూ, మొత్తం 4 లక్షల50వేల ఇళ్ల నిర్మాణ లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. జిల్లాకు 6,899 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, 649 ఇళ్లు పూర్తై 388 కుటుంబాలు గృహప్రవేశం చేశాయని, మరో 4,889 ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని పేర్కొన్నారు. రూ.500 గ్యాస్ పథకం ద్వారా 95 వేల 736 మందికి రూ.13 కోట్ల 84 లక్షల 64 వేల సబ్సిడీ అందించగా, గృహజ్యోతి కింద 87,845 కుటుంబాలకు చెందిన 9 లక్షల 96 వేల 717 జీరో బిల్లులపై రూ.25 కోట్ల 93 లక్షల 67 వేల సబ్సిడీ అందించినట్లు తెలిపారు. చేయూత పెన్షన్ పథకం ద్వారా 67,218 మందికి ప్రతి నెల రూ.16 కోట్ల 55 లక్షల పెన్షన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. జిల్లాలోని 8,231 స్వయం సహాయక, వృద్ధుల, దివ్యాంగుల, స్నేహ సంఘాల్లో 87 వేల 22 మంది మహిళలు సభ్యులుగా ఉండగా, 202627 ఆర్థిక సంవత్సరంలో 2,283 సంఘాలకు రూ.17 కోట్ల బ్యాంకు రుణాలు,1,095 మంది సభ్యులకు స్త్రీనిధి ద్వారా రూ.52 కోట్ల రుణాలు మంజూరు చేసినట్లు వివరించారు. యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ జనవరి 2025 నుంచి మే 2026 వరకు 62 ప్రభుత్వ పాఠశాలల్లో 3 వేల 350 మంది విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ అందించగా, 18 జాబ్ మేళాల ద్వారా 119 మందికి ఉద్యోగాలు కల్పించినట్లు తెలిపారు.ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహిస్తూ అర్జీలపై సత్వర చర్యలు తీసుకుంటు న్నామన్నారు.అనంతరం బాలభవన్, దివ్య, రెబల్ డ్యాన్స్ అకాడమీ విద్యార్థులు అద్భు తమైన సాంస్కృతిక నృత్య ప్రదర్శనలతో అలరించారు, వారి ప్రతిభను గుర్తిస్తూ ముఖ్య అతిథులు జ్ఞాపికలను అందజేసి అభినందించారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో విశేష కృషి చేసిన వ్యవ సాయ, మహిళా, శిశు సంక్షేమ, విద్య, పంచా యతీరాజ్, ఎస్సీ అభివృద్ధి, యువజన క్రీడలు, వైద్య ఆరోగ్య, అటవీ, జిల్లా గ్రామీణాభివృద్ధి, పురపాలక, పరిశ్రమల, పోలీస్, తదితర శాఖల అధికారుల కు ప్రశంసాపత్రాలు అందజేసి సత్కరించారు. మహిళల ఆర్థిక సాధికారతకు 172 స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ.18 కోట్ల 38 లక్షల 40 వేల విలువైన చెక్కులను ముఖ్య అతిథులు పంపిణీ చేశారు. అనంతరం వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను వారు పరిశీలించారు.అంతకు ముందు జిల్లా కలెక్టర్ జెడ్పి కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్మృతి వనంలోని అమరవీరుల స్మారక స్థూపము వద్ద ముఖ్యఅతిథి జితేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషాషేక్, ఎస్పీ శ్రీనివాసరావు,ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పుష్పాంజలితో నివాళులర్పించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద1969 తొలిదశ తెలంగాణ ఉద్యమములో తమ ప్రాణాలను అర్పించిన జిల్లా వాసులు పాశం సర్వరెడ్డి, కొట్టం వేణుగోపాల్ విగ్రహాలకు పూల మాలలు వేసి ముఖ్య అతిథి, ఇతర అతిథులు నివాళులర్పించారు.ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, జిల్లా ఎస్పి శ్రీనివాసరావు, గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, అలంపూర్ శాసనసభ్యులు విజయుడు, తెలంగాణ రాష్ట్ర గొర్రెలు, మేకలు అభివృద్ధి సహకార సమాఖ్య చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య, వాల్మీకి బోయ కోఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, మున్సిపల్ చైర్ పర్సన్ జయలక్ష్మీ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, అదనపు కలెక్టర్లు మధు మోహన్, నర్సింగ రావు, అదనపు ఎస్పీ శంకర్, ఆర్డిఓ శ్రీనివాసరావు, డీఎస్పీ మొగిలయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు, కలెక్టరేట్ సిబ్బంది, ప్రజలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

అమరుల త్యాగం.. మరువలేనిది

(మొదటి పేజీ తరువాయి)

నాణ్యమైన, నైపుణ్యం కలిగిన విద్యను అందించాలనే సంకల్పంతో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను మంజూరు చేయాలని నిర్ణయించామన్నారు. ప్రస్తుతం జడ్చర్ల, దేవరకద్ర నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నామన్నారు. మహబూబ్‌నగర్‌లో కూడా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు చేయబోతున్నాం.

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం: మహబూబ్‌నగర్ జిల్లాకు కృష్ణమ్మ జలాలను తరలించి, బీడుభూములను సస్యశ్యామలంగా మార్చుటకు సాగునీరు, పల్లెలకు త్రాగునీరు అందించే బృహత్తర పథకం పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం రూ.35,200 కోట్లతో శంకుస్థాపన చేయబడిశరవేగంగా పనులు జరుగుతున్నాయన్నారు. మహబూబ్‌నగర్, నారాయణపేట,రంగారెడ్డి, వికారాబాద్, నాగం కర్నూలు, నల్లగొండ మొదలగు 6జిల్లాల (19 నియోజక వర్గాలు, 71 మండలాలు) కు12.30 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించుట, పారిశ్రామిక అవసరాలు, హైదరాబాదు నగరంతో పాటు1,226 గ్రామాలకు త్రాగునీరు సరఫరా చేయుటకు పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని చేపట్టడమైనదన్నారు.పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్‌లో భాగంగా ఉదండాపూర్ రిజర్వాయర్ నుండి కాలువలను నిర్మించుట ద్వారా 18 అసెంబ్లీ నియోజకవర్గాల్లోని గ్రామాలకు త్రాగునీరు సౌకర్యం, 9.36 లక్షల ఎకరాలకు సాగునీరు అందించుటకు రూ.5646.20 కోట్లకు పరిపాలన అనుమతులు మంజూరు చేయడమైనదన్నారు. అదే విధంగా కురుమూర్తి రాయ రిజర్వాయర్ లోని 11.800 కిలోమీటర్ల వద్ద ప్రారంభమయ్యే కర్వేన ప్రధాన కాలువను 113.550 కిలో మీటర్ల పొడవుతో ప్రతిపాదించారు. ఈ కాలువ ద్వారా మార్గమధ్య గ్రామాలకు తాగునీరు సరఫరా చేయడంతో పాటు 1,51,094 ఎకరాల ఆయకట్టుకు సాగునీటి సదుపాయం కల్పించేందుకు రూపకల్పన చేయబడిందన్నారు.

భూసేకరణ: మహబూబ్‌నగర్ జిల్లాలో కర్వెన, ఉదండాపూర్ రిజర్వాయర్లను నిర్మించడానికి 11,079.28 ఎకరాలను భూములను సేకరించి నష్టపరిహారం చెల్లించడం జరిగిందన్నారు. 2025,2026 మధ్య కాలంలోరూ.409 కోట్లనష్టపరిహారంమంజూరు చేసినట్లు వెల్లడించారు.

పర్యాటక శాఖ : మహబూబ్‌నగర్‌లోని పిల్లలమర్రి, మయూరి పార్కులో పర్యాటక సౌకర్యాల కల్పనకు రూ.5 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదించిన పనులలో పిల్లలమర్రి పర్యాటక కేంద్రానికి రూ. 2.50 కోట్లకు సంబందించిన పనులు పురోగతిలో వున్నాయన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని కోయిల్‌సాగర్‌లో పర్యాటక మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం రూ 9.50 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదించిన పనులు టెండర్ దశలో వున్నాయి.

అటవీ శాఖ: ఈ సంవత్సరం వనమహోత్సవం క్రింద 50.24 లక్షల మొక్కలునాటడానికి లక్ష్యాంగా నిర్దేశించామన్నారు. పిల్లలమర్రి ప్రాంతాన్ని టూరిజం హబ్‌గా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపేందుకు, యువతను మాదక ద్రవ్యాల ముప్పు నుంచి రక్షించేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుంది. డ్రగ్స్ వినియోగాన్ని తగ్గించేందుకు డీఅడిక్షన్ కేంద్రాలు ఏర్పాటు చేయడమే కాకుండా, విద్యా సంస్థలలో యాంటీ డ్రగ్ కమిటీలు, ప్రహరీ క్లబ్స్ ఏర్పాటు చేసి యువతలో అవగాహన పెంపొందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగాజిల్లా అభివృద్ధిలో భాగస్వాములైన ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు,అధికార యంత్రాంగానికి,శాంతి భద్రతలనిర్వహణకు అహర్నిశలు కృషిచేస్తున్న పోలీసు యంత్రాంగానికి, ఉపాధ్యాయులకు, వైద్యులకు, పారిశుద్ధ్య కార్మికులకు, మీడియా మిత్రులకు నా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ జిల్లాను అభివృద్ధి పథంలో నిలపడానికి మీ అందరి సహకారం కోరుతున్నానని తెలిపారు.

పదేళ్లలో నెంబర్ వన్ చేస్తే రెండేళ్లలో అస్తవ్యస్తం

◆ కాంగ్రెస్ పాలనలో తిరోగమనం తాగునీటికి, కరెంటుకు ఇబ్బందులే.. ◆ రాష్ట్ర అవతరణ వేడుకలో మాజీ మంత్రి లక్ష్మారెడ్డి



రాష్ట్ర అవతరణ వేడుకలో మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

జడ్చర్ల జూన్ 2 ప్రభాతవార్త : 14 ఏళ్ల సుదీర్ఘ పోరాటం చేసి, పదవులను సైతం లెక్కచేయకుండా పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని 10ఏళ్లలో నెంబర్ వన్ గా చేస్తే కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో అస్తవ్యస్తం చేసిందని మాజీ మంత్రి, బిఆర్ఎస్ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు డా. సి లక్ష్మారెడ్డి విమర్శించారు. జడ్చర్ల పట్టణంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి జాతీయ జెండాను,బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. 14 ఏండ్ల సుదీర్ఘ పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని గుర్తు చేశారు. కేసీఆర్ తో ఉద్యమంలో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణ కోసం పదవుల్ని త్యాగం చేసి కొట్లాడినట్లు గుర్తు చేశారు. పదేళ్ల పాలనలో బీఆర్ఎస్‌తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో నెంబర్ వన్‌గా నిలబెట్టిందన్నారు. రాష్ట్రంలో వ్యవసాయాన్ని తాగునీటికి ఇబ్బందులు లేకుండా ఒక క్రమ పద్ధతిలో సిస్టం సెట్ చేస్తే కాంగ్రెస్ రెండేళ్లలోనే అస్తవ్యస్తం చేసింది అన్నారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణ తిరోగమనంలో వెళ్తుందన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జడ్చర్ల పట్టణంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను, బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. పద్నాలుగేళ్ళు అలుపెరుగని పోరాటం చేసి రాష్ట్రాన్ని సాధించామన్నారు. కేసీఆర్ గారితో ఉద్యమంలో పాల్గొని...తెలంగాణ కోసం పదవుల్ని త్యాగం చేశామని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో నెంబర్ వన్ గా నిలబెట్టిందన్నారు.రెండున్నర ఏండ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం తిరోగమనంలో పయనిస్తుందని మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు తెలంగాణకు శాపంగా మారాయని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ సర్కార్ అన్ని రంగాల్లో విఫలమైందని మండిపడ్డారు. వడ్లు,మొక్కజొన్న కొనుగోలు అంశంలో రైతులను అనేక రకాలుగా ఇబ్బంది పెట్టిందన్నారు. కొనుగోలు లో జాప్యం చేయడం, హమాలీలు, లారీల కొరత,మిల్లర్ల దోపిడితో రైతులను అరిగోస పెడ్డారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు రైతులకు మద్దతుగా పోరాటం చేశారన్నారు. కొనుగోలు చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చామన్నారు. భవిష్యత్తు లో కూడా ఇదే స్ఫూర్తితో బీఆర్ఎస్ శ్రేణులు, నాయకులు,కార్యకర్తలు ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి సూచించారు. కార్యక్రమంలో నాయకులు కోడుగల్ యాదయ్య, పిట్టల మురళి, పాలాభి రామ్మోహన్, నాగిరెడ్డి, శ్రీశైలం యాదవ్, కరాటే శీను,ఇమ్ము, టైగర్,నరసింహ, శ్రీనివాస్‌యాదవ్, వీరేష్, మచ్చల శ్రీను, మాజీ కౌన్సిలర్లు కోట్ల ప్రశాంత్ రెడ్డి, ఉమాశంకర్ గౌడ్ , సతీష్, దేవా,దోరేపల్లి లక్ష్మి,లత, చైతన్య,యువనాయకులు కొండల్,అమీర్, సంతు చారి,బికేఆర్, సూరి, అంజి బాబు తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ వర్కర్లకు శానిటేషన్ కిట్ల పంపిణీ

దామరగిద్ద, జూన్2 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామంలోని గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు సర్పంచ్ కనికి రెడ్డి ఆధ్వర్యంలో శానిటేషన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి, పరిశుభ్రత కోసం నిరంతరం కృషి చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలను కొనియాడుతూ వారికి అవసరమైన శానిటేషన్‌సామగ్రిని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సత్యనారాయణ, పీఏసీఎస్ చైర్మన్ పుట్టి ఈద్దప్ప, బీజేపీ నాయకులు గోపాలరావు, బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మండల ఇంచార్జ్ పుట్టి అంజి, గ్రామ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది ఈ కార్యక్రమాన్ని స్వాగతించి సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్‌ను సన్మానించిన ఎమ్మెల్యే

వెల్దండ, జూన్ 2 ప్రభాతవార్త: వెల్దండ మండల కేంద్రానికి చెందిన బాదేపల్లిమల్లయ్య ముదిరాజ్‌ను టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులుగా, ఉపాధ్యక్షులు గా గుద్దటి కిష్టల్‌నునియమించిన సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని వారికి సూచించారు. డీసీసీ ఉపాధ్యక్షులు యెన్నం భూపతి రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా సంజీవ్‌యాదవ్, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు హరికిషన్ నాయక్, సర్పంచ్ మట్టయాదమ్మ వెంకటయ్యగౌడ్, కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్ రెడ్డి, హమీద్, ఉప సర్పంచ్ ఎర్ర శ్రీను ముదిరాజ్, పుల్లయ్య, రమేష్, ఈదులపల్లి శ్రీను, రంగనాథంతో పాటు తదితరులు ఉన్నారు.

ఉపాధి కూలీలు జాగ్రత్తగా ఉండాలి

వెల్దండ, జూన్ 2 ప్రభాతవార్త: ఎండలు మండుతున్న వేళ ఉదయం వేళలో ఉపాధి హామీ పనులు చేపట్టి ఎండలకు ఉపాధి కూలీలు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీవో కృష్ణయ్య అన్నారు. మండలంలోని ఉబ్బలగట్టు గ్రామంలో సర్పంచ్ రమేష్‌తో కలిసి ఎంపీడీఓ కృష్ణయ్య గోల్లోని గడ్డ సమీపంలోని రెడ్డి చెరువు కుంటలో పూడికతీత పనులను పరిశీలించి ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు. కొలతల ప్రకారం పనిచేయాలని నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీంకు అర్హులైన వారు మీ సేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకొని అట్టిదరఖాస్తును ఎంపీడీవో కార్యాలయంలో అందజేయాలని, అర్హులైన వారికి రూ.20వేలు ప్రభుత్వం అందిస్తుందని, త్వరగా ఇందిరమ్మ ఇళ్ళను పూర్తి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ లక్ష్మణ్, ఏపీవోఈశ్వర్‌జి, పంచాయతీ కార్యదర్శి శ్రీరాములు, ఫీల్డ్ అసిస్టెంట్ చంద్రకళ, మేటి కృష్ణయ్య ఉన్నారు.

దామరగిద్ద మండలంలో
5 పూర్వ ప్రాథమిక పాఠశాలలు మంజూరు

దామరగిద్ద, జూన్ 2 ప్రభాతవార్త : 2026,27 విద్యా సంవత్సరానికి గాను దామరగిద్ద మండలంలో ఐదు పూర్వ ప్రాథమిక పాఠశాలలను రాష్ట్ర విద్యాశాఖ మంజూరు చేసింది. కంసాన్‌పల్లి, క్యాతన్‌పల్లి, దామరగిద్ద కేంద్ర ప్రాథమికపాఠశాల, మొగులమ్మాడక, సజ్జనాపూర్ గ్రామాల్లో ఈ పాఠశాలలు ఏర్పాటు చేయనున్నారు.ప్రాథమిక విద్యకు పిల్లలను సన్నద్ధం చేసే లక్ష్యంతో 3 నుంచి 5 సంవత్సరాల వయస్సు గల చిన్నారులను ఈ పూర్వ ప్రాథమిక పాఠశాలల్లో నమోదు చేసుకోవాలని ఎంఈఓ కృష్ణారెడ్డి సూచించారు.పాఠశాలల నిర్వహణ కోసం స్థానిక అర్హత గల మహిళల నుంచి ఒక్కోపాఠశాలకు ఒక ఇన్‌స్ట్రక్టర్, ఒక ఆయాను నియమించనున్నారు. ఇన్‌స్ట్రక్టర్ పోస్టుకు కనీస అర్హత ఇంటర్మీడియట్ కాగా, డి.ఎడ్., బి.ఎడ్. వంటి ఉన్నత అర్హతలు కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వనున్నారు.ఆయా పోస్టుకు కనీస అర్హత 7వ తరగతి.నియామక ప్రక్రియ జిల్లా స్థాయి కమిటీ ఆధ్వర్యంలో చేపట్టనున్నారు. ఎంపికైన ఇన్‌స్ట్రక్టర్‌కు నెలకు రూ.8,000, ఆయాకు రూ.6,000 గౌరవ వేతనం చెల్లించనున్నారు. సంవత్సరంలో 10నెలల పాటు వేతనం అందజేయబడుతుందని, నియామకాలు తాత్కాలిక ప్రాతిపదికన ఉంటాయని ఎంఈఓ కృష్ణరెడ్డి తెలిపారు.

గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

దామరగిద్ద, జూన్2 ప్రభాతవార్త : దామరగిద్దలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ)లో గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టుకు భర్తీకి నారాయణపేట జిల్లా స్థానిక మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్పెషల్ ఆఫీసర్ తెలిపారు. పీజీసీఆర్‌టీ (నర్సింగ్) విభాగంలో ఒక పోస్ట్ ఖాళీ గా ఉన్నాయని పేర్కొన్నారు.ఈ పోస్టులకు బీఎస్సీ నర్సింగ్ అర్హత కలిగిన మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.దరఖాస్తుల స్వీకరణ జూన్ 3 నుంచి 6వ తేదీ వరకు జరుగుతుందని తెలిపారు.అభ్యర్థులు తమ బయోడేటా,విద్యార్హతల ధ్రువపత్రాల ప్రతులు,ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజుఫోటోతో కూడిన దరఖాస్తునుకేజీబీవీ దామరగిద్ద పాఠశాలలో స్వయంగా సమర్పించాలని సూచించారు.నారాయణపేట జిల్లాస్థానిక మహిళా అభ్యర్థులు మాత్రమేదరఖాస్తు చేసుకోవడానికిఅర్హులని స్పష్టం చేశారు. మరిన్ని వివరాలకుకేజీబీవీ దామరగిద్దకార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

ఆర్డీవో మేఘగాంధీకి ట్రస్మా ఘన సన్మానం

నారాయణపేట,జూన్2 ప్రభాతవార్త: నారాయణపేట జిల్లాలో రెండేళ్లపాటు ఆర్డీవోగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న మేఘగాంధిని మంగళవారం ట్రస్మా (తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్) ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ట్రస్మా జిల్లా అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ మేఘగాంధి విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేస్తూ అందరి మన్ననలు పొందారని అన్నారు ముఖ్యంగా ప్రైవేట్ పాఠశాల బస్సుల ఫిట్‌నెస్ తనిఖీల విషయంలో నమ్రతతో వ్యవహరిస్తూ, నిబంధనలకు అనుగుణంగా ప్రక్రియలను పూర్తి చేసేవారని తెలిపారు. విద్యాశాఖతో సమన్వయం చేసుకుంటూ పలు కార్యక్రమాలను విజయవంతంగానిర్వహించడంలో ఆమె పాత్ర ప్రశంసనీయమని కొనియాడారు. ట్రస్మా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజేష్ కుమార్, డీఈఓ కార్యాలయ సిబ్బంది రాజేంద్రకుమార్, యాదయ్య శెట్టి పాల్గొన్నారు.

ఆర్మీ ఉద్యోగం సాధించిన అరుణ్ కుమార్‌కు ఘన సన్మానం

మదనాపురం, జూన్2 ప్రభాతవార్త: యువత ఆర్మీలో చేరి భారత్ దేశానికి సేవలందించాలని మాజీ జెడ్పిటిసి కృష్ణయ్య, సర్పంచ్ మల్లేష్ అన్నారు. మంగళవారం అజ్జకొల్లు గ్రామానికి చెందిన పైల చిన్న శాంతన్న కుమారుడు అరుణ్ కుమార్ ఆర్మీలో ఉద్యోగం సాధించడంతోతో గ్రామ నాయకులు అరుణ్ కుమార్‌కు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని కోరారుజ యువత ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కావలి అశోక్, మూర్తి, చింతకాయల శీను, కర్ణాకర్ రెడ్డి, రాములుగౌడ్, శీను, గొల్ల అశోక్, కృష్ణారెడ్డి, బస్టాండ్ బాలు, రాజా, తోకలు ఎల్లన్న, వెంకటన్న తదితరులు పాల్గొన్నారు.

మామిళ్ళపల్లి ఆలయ కమిటీ చైర్మన్ రాజీనామా

ఉప్పునుంతల, జూన్2 ప్రభాతవార్త: మామిళ్ళపల్లి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ వేముల నరసింహారావు రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాలతో చైర్మన్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు.రాజీనామాలు ఎవరి ఒత్తిడి లేకుండా స్వచ్ఛందంగా తప్పుకుంటున్నట్లు ఆయన ప్రకటనలో పేర్కొన్నారు. మామిళ్ళపల్లి లక్ష్మీనరసింహస్వామి చైర్మన్‌గా పని చేసినంతవరకు సహకరించిన ముఖ్య కార్యనిర్వహణాధికారి నర్సింహులు, పాలకమండలి సభ్యులు, మండలప్రజలు సహకరించడం జరిగిందని, అందరికీ ప్రత్యేక అభినందనలు తెలుపుతూ రాజీనామా చేస్తున్నట్లు నరసింహారావు ప్రకటించారు.

తెలంగాణ ఉద్యమకారులను సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు

శ్రీరంగాపూర్, జూన్ 2 ప్రభాతవార్త: శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి బిఆర్ఎస్ నాయకులు పార్టీ జెండాను ఎగరవేసి తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర సాధనలో తెలంగాణ ఉద్యమ పోరాటంలో పాల్గొన్న ఉద్యమ నాయకులను గుర్తించి వారికి మండల బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షులు పలస శంకర్ గౌడ్ ఉద్యమకారులను శాలువతో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.